Regd. No. H. NL. 18.   10 పేజీలు 75 పైసలు   9-9-1983 శుక్రవారం

Grams: XEROX
జెరాక్స్
(ఫోటో స్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
పత్రాలు, మార్కుల జాబితాలు.
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు
రేడియో ఆయాగ్రాములకు కాపీలు
తీసి యివ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 8649

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 64   సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి   సంచిక 36

SUGUNA
సుగుణా
మోటార్లు, పంపుసెట్లు
మోనోబ్లాకులు, పిస్టను పంపులు
జెట్ పంపులు లభించును.
M/s సూర్య ఇంజనీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.
Phone: 5189 Res. 5152

'తెలుగు దేశం'లో ముసలం పుట్టింది!

తొమ్మిది నెలల క్రితం రాష్ట్రీయ ఎన్నికల్లో ఎన్నో ఆశల రేకెత్తించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశంపార్టీ ప్రస్తుతం తీవ్రమైన ముఠాతగాదాలతో కొట్టుమిట్టాడుతున్నది. పార్టీలో ముఠాకార్యకలాపాలను అదుపులో పెట్టడానికి ముఖ్యమంత్రి చేసు కలు వేస్తున్నందువల్ల పరిస్థితి శృతిమించి రాగాన పడుతున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు లేఖ

నాదెళ్ళ భాస్కరరావు, ఉపేంద్రవర్గాలు. పరస్పర వ్యతిరేకంగా శాసనసభ్యుల సంతకాల సేకరణ జరపడంలో నిమగ్నమయ్యాయి. భాస్కరరావుకు తనకు మధ్య విభేదాలు లేవని వారంరోజుల కిందట ముఖ్యమంత్రి ప్రకటించిన తర్వాత ముఠాకార్యకలాపాలు ఆగిపోలేదు సరికదా మరింత ఉధృతమయ్యాయి.

మంత్రిపదవినుంచి నాదెళ్ళభాస్కరరావును ఏక్షణంలోనైనా అకస్మాత్తుగా తప్పించి రాజకీయవర్గాలను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతారనే పుకారు బయలుదేరింది. భాస్కరరావును తొలగించవలసి వస్తే అని ముఖ్యమంత్రి శ్రీశైలసందర్శనలో పలికినట్లు తెలిసింది. రాజకీయవర్గాల సమాచారం ప్రకారం భాస్కరరావును తొలగించే ధైర్యం ముఖ్యమంత్రికి లేదని, అయితే ఆ దేనమయంలో ఇంతెంతమాత్రం నమ్మలేనంతగా భాస్కరరావుపై ఆయన అపనమ్మకం పెంచుకున్నారని తెలుస్తున్నది. ఇటువంటి సందిగ్ధావస్థలో మునిగి ఉన్నందువల్ల భాస్కరరావుకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యకలాపాలు చేయకూడదని ముఖ్యమంత్రి ఉపేంద్రను నిక్కచ్చిగా ఆదేశించలేక పోతున్నారని ఆయన సన్నిహితవర్గాల వారు అంటున్నారు అందువల్ల అదనుచూసి, భాస్కరరావును ఎలాగైనా తొలగించేట్లు చేయాలని కంకణంకట్టుకొన్న పత్రికాధిపతి అండతో, ఉపేంద్ర విజృంభించి, భాస్కరరావును పెళ్ళగించే ప్రయత్నాలకు తలపడుతున్నారని తెలుగుదేశం పార్టీ వర్గాల వారు చెబుతున్నారు. అయితే ముఖ్యమంత్రికూడా పరోక్షంగా ఉపేంద్రకు మద్దతునిస్తున్నందువల్లనే రాజకీయంగా ఎంతో ఎదిగిఉన్న భాస్కరరావుతో పోటీపడడానికి రాజకీయాంలో ఇప్పుడిప్పుడే ఓనమాలు నేర్చుకుంటున్న ఉపేంద్ర సాహసిస్తున్నారని వారు అంటున్నారు.

పార్టీలో ముఠాలు ఏవీలేవని ఒకవైపు ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు. మరొకవైపు తెలుగుదేశంపార్టీని ఎన్నికలలో ఎంతగానో సమర్థించిన పత్రికాధిపతి మాత్రం తన పత్రికలో భాస్కరరావు ముఠాకార్యకలాపాలు మానకపోతే రామారావును ముంచడానికి కాంగ్రెస్ స్థానమాక్రమిస్తున్నప్పుడు ప్రయత్నాన్ని పడగొట్టడానికి ఎందుకు ప్రయత్నిస్తారని భాస్కరరావు సన్నిహితులు ప్రశ్నిస్తున్నారు. భాస్కరరావునురాజకీయంగా మట్టుబెట్టడానికి పత్రికాధిపతి, ఉపేంద్ర ఎన్నటికప్పుడు చేస్తున్న ప్రయత్నాలవల్ల విసిగి తప్పనిసరై వారిదాడిని తిప్పికొట్టడానికి భాస్కరరావు సంసిద్ధమయ్యారని వివరించారు.

ఒకరకంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై ముఖ్యమంత్రికిగల అదుపు క్రమంగా తగ్గిపోతున్నట్లు తెలుస్తున్నది. దీనికి కారణం భాస్కరరావు వర్గాన్ని మినహాయిస్తే, ముఖ్యమంత్రి వర్గంగా చలామణీ అవుతున్న వారందరు ఉపేంద్ర అడుగుజాడలో ఉంటున్నారు. పార్టీలో ఏమి జరుగుతున్నదో ముఖ్యమంత్రికి తెలియదు; ఉపేంద్ర, అతని అనుచరులు చెప్పినమాటలనే ముఖ్యమంత్రి నమ్ముతారని తెలుస్తున్నది శాసనసభ్యులకు కావలసిన పనులన్నీ ఉపేంద్ర ద్వారానే

—కొరవ 8వ పేజీలో



మేకపోతు గాంభీర్యం
మేకవందు నాయకత్వం!

నాదెండ్ల, ఉపేంద్రమధ్య పార్టీ చీలడంతో శాసనసభ్యులపై ఎన్‌టిఆర్ పట్టు తప్పిపోతూంది!

★

ఆయన్ని తొలగించలేడు- ఈయన్ని మందలించలేడు- సంకటంలో ఎన్ టి ఆర్!

★

ఎన్ టి ఆర్ జాతీయ రాజకీయాలలోకి పోతే రాష్ట్రనాయకత్వం ఎవరిదని అప్పుడే ఊహాగానాలు?

వారుంతో కమ్యూనిస్టులున్నారని రోజు విడిచి రోజు విలేకరులవద్ద ప్రచారం చేస్తుండడంవల్ల నిజానికి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అయోమయంలో పడి ఎవరి పక్షంలో చేరితే మంచిదా అని ఆలోచిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌పార్టీ సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ఆలోచన భాస్కరరావుకు ఎంతమాత్రం లేదని, తెలుగుదేశం పార్టీలో శ్రీ రామారావు తర్వాత

నెల్లూరు పురప్రజలకు శుభవార్త!

నేడే 9-9-83 ప్రారంభం

విమల్ ఎలక్ట్రానిక్స్ & హోమ్‌నీడ్స్

కావువీధి :-: నెల్లూరు.

✱

మా వద్ద ప్రతి యింటికి అవసరమైన అన్ని గృహోపకరణములు, అనగా రెఫ్రిజిరేటర్లు, టీవీలు, వాషింగ్ మెషిన్స్, మిక్సర్లు, వెట్‌గ్రైండర్లు, ప్రెషర్ కుక్కర్లు, మిల్క్ కుక్కర్లు, ఇడ్లి కుక్కర్లు, ఐస్ ప్లేట్స్, వాటర్ ఫిల్టర్లు టేబిల్ ఫ్యాన్లు, సీలింగ్ ఫ్యాన్లు మొదలగునవి విక్రయించబడును.

రొఖమునకున్ను, మరియు నెలసరి వాయిదాల పద్ధతి సౌకర్యము కలదు. మిగత వివరములకు మా కంపెనీలో సంప్రదింప మనవి.

PHONE: 4843   ESTD: 1970

RAJU TUTORIALS

OPP. FISH MARKET
BIG BAZAAR [—] NELLORE-524 001

I and II Year Degree
ENGLISH
March Batch Classes From
25th Sep.

[1] JR. INTER ENGLISH & COMMERCE MARCH CLASSES Just Started
[2] SR INTER ENGLISH & COMMERCE (II Batch) March Classes from 22nd September.
[3] JR. & SR INTER Mathematics & SCIENCES March Batch Classes from 22nd September.
[4] I, II, III YEAR DEGREE ACCOUNTANCY Classes for March Exam. from 25th Sept
[5] S S C E. M. Classes for MARCH Exams. Just Started.
[6] A. U. B. A. / B. COM. ENTRANCE Postal Coaching admissions are going on
[7] Jr. INTER, I & II year Degree ENGLISH Essays will be on sale from 1st October.

M. S. Raju, MA (LITT), B.SC., Correspondent   K. P. Raju, Principal

తప్పుల తడికగా తయారైన 'కాంగ్రెస్ చరిత్ర'లో

'ఆంధ్రరత్న'పై అక్కసు!

(ఈ వ్యాసంలో తొలిభాగం గత వారం ప్రచురించాము. మిగతా ఈవారం చదవండి. సం.)

అయ్యదేవర కాళేశ్వరరావుగారి కృషి వల్ల అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం 1921 మార్చినెల 31 ఏప్రియల్ 1 తేదీలలో బెజవాడలో జరిగింది. దానికోసం గాంధీమహాత్మ కిక్కిరిసి ఉన్నారు. సత్రవులు, హోటళ్లు ఇళ్ళు వాకిళ్ళు, అటికి కాలువగట్టు కూడా జనంతో నిండిపోయాయి. ఆకాలంలో గాంధీనగరంలో బాలాజీ కరిపే కళ్ళు పెద్దది ఆకిమతన్న ఇళ్ళులేవు. అలాపెద్ద మైదానం గాంధీ తోలున్నది. అక్కడ ఈ సభలు ఏర్పాటుచేశారు వేదికను అమర్చారు. కాళేశ్వరరావుగారు స్థానిక నాయకుల ప్రైత్యవర్తక ప్రముఖులు, గృహస్థులు కోన్నారికో దాలా సాపచ్చి ప్రోగుచేసి నాయకులకు గృహాల యిండ్లలో వసతి ఏర్పరచారు. ప్రతినిధులకు భోజనాది వసతి ఏర్పరచారు, వాటిని సేవించడానికి వచ్చే ప్రజల శ్రాక్కటేని అతుపులో వుంచుటకు చాలా మంది వలంటీర్లను కూడా నియమించారు, అయితే ఈ వలంటీర్లకు క్రమశిక్షణలేదు. తర్ఫీదులేదు. ఏమి చేయాలో ఏమిచేయకూడదో తెలియదు. ఇదే సమయంలో ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యగారు చీరాలలో గొప్ప సత్యాగ్రహోద్యమాన్ని నడుపుతూ, వెయ్యిమందికిపైగా రామదండు సైనికులకు క్రమశిక్షణనిచ్చి శక్తివంతమైన సత్యాగ్రహానికి, ప్రజాసేవకు సిద్ధపరచి పెద్దఏర్పాటుచేస్తున్నారు. ప్రజాశక్తి మాన్ని సాధించే శక్తియుక్తులుగల ఆంధ్రరత్న కొన్నివందలమంది రామదండుసేనతో బెజవాడవచ్చి అన్నవిశ్రమించవలసినారు. తనవారిని హోటళ్ళకు పోనీక తనతో తనసైన్యంతోకి వంటలు చేయించుకొని కాంగ్రెసు సమావేశానికి వచ్చినవారికికూడా అన్నదానంచేశారు. గాంధీమైదానంలో జరుగబోవు కాంగ్రెస్ సమావేశానికి చేయబడిన ఏర్పాటులు

.. దిగవల్లి వెంకటశివరావు ..

ఉను ఆయనకోరాడు భారతదేశంలోని హేమాహేమీ నాయకులైన మోతీలాల్ నెహ్రూ, సి. ఆర్. దాస్, మదనమోహన మాళవ్యా, మహమ్మద్ ఆలీ, షౌకతాలీ, వగైరా ఎన్నికైన మొదలైనవారును, ఆంధ్రదేశంలోని వివిధజిల్లాల నాయకులును బెజవాడ వస్తున్నారని, వారిని దర్శించి వారి ఉపన్యాసాలు వినాలని బెజవాడ చుట్టుప్రక్కల గ్రామాలవారేగాక ఇతర జిల్లాలవారు కూడా బెజవాడకు రాసాగారు, అసలు జరిగేముందురోజునుంచి రెండుమూడు లక్షలజనం ఉన్నదనుకుంటే రాలేదు

★

ఇక రెండు సంవత్సరాలలో శతవార్షికోత్సవం జరగబోతున్న కాంగ్రెస్ మహాసంస్థకు తెలుగులో సరైనచరిత్ర లేకపోవడం మన దౌర్భాగ్యం! భోగరాజు పట్టాభి సీతారామయ్యగారురాసినతప్పుల తడికనే ఈ నాటికి కాంగ్రెస్ చరిత్రగా మనం పరిగణిస్తున్నాం. అందులోని లోపాలను యింతదాకా ఎవరూ పట్టించుకోనకపోవడం దారుణం! ఇప్పటికైనా కాంగ్రెస్ చరిత్రను లోపరహితంగా నిష్పక్షపాతంగా తిరగ రాయాల్సి అవసరం వుందని గుర్తించగలిగితే ఈ వ్యాస ప్రచురణ పరలక్ష్యం నెరవేరినట్లవుతుంది!

★

చూసి, జనాన్ని అదుపులోవుంచలేక బాధపడుతున్నారు. స్థానికనాయకులు తన నాయంకోరవచ్చును పిలవని పేరంటం తన కెందుకని ఊరుకొన్నారు. ఈ స్థితిలో మొదటిరోజున మైదానంలో లక్షలాది ప్రజలు త్రోసుకువచ్చి మహాత్ముని దర్శించాలనే ఆత్రుతతో త్రొక్కిసలాట ప్రారంభించారు, వేదికదగ్గర నున్న మహాత్ముడు ఉక్కిరిబిక్కిరైనారు, ఆ సమయంలో మైనారిటీ గారు మహాత్ముని తన రెండుచేతులతో వాటేసుకొని కాపాడుకొని త్రొక్కిసలాటనుంచి రక్షించారు. ఆత్రొక్కిసలాటలో మగ్గురు చనిపోయారు. భారతదేశ నాయకులు, స్థానికులు హతాశులైపోయారు. మహాత్ముడు సత్యాగ్రహ నాగాలేని విడిదికెళ్ళారు. అంతట కాళేశ్వరరావుగారు మొదలైనవారు కూడబలుక్కుని ఆంధ్రరత్నగారి సహాయంకోరారు. తన మాటకెవరూ అడ్డుచెప్పకుండా తనకిచ్చే సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చేపక్షంలో ఆంధ్రరత్న అంగీకరించారు. ఆయన వెంటనే చీరాలనుండి ఒక వెయ్యిమంది రామదండు తీసుకొని వచ్చారు. రాత్రికి

—కొరవ 9 వ పేజీలో

కట్టుబడి సున్నము

మంచి మిషను కట్టుబడి సున్నము మీరు ఆర్డరు యిచ్చిన డోర్ డెలివరీ యివ్వబడును. మరియు లారీ లీజుకు ఇవ్వబడును.

వివరములకు :
ఎ. శ్రీనివాసులరెడ్డి
24/740 బ్రహ్మానందపురం
గిర్రామిట్ట – నెల్లూరు.

ఎ విద్యార్హత లేకుండా డైరెక్టు బి. ఎ., బి. కాం. పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

ఎమినెంట్స్ కాలేజి

16/983 వాగతోట, నెల్లూరు-524 001

[జె. వి. రెడ్డి అధ్యక్షత]

ఆంధ్రా/ఓపెన్ యూనివర్సిటీల వారిచే నిర్వహింపబడుడైరెక్టు డిగ్రీ ఎంట్రెన్స్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.

10వ తరగతి, మెట్రిక్, ఇంటర్ మరియు అన్ని డిగ్రీ క్లాసులకు శిక్షణ ఇవ్వబడును.

(గుంటూరు వారిచే స్థాపించబడినది)

అడ్మిషన్లు ప్రారంభమైనవి.

నయుగుడు

'జగమే ఆయా బ్రతుకే గయా' అనే జగ్గుబాబుగారి కథ

ఆయారాం ప్లస్ గయారాం ఈక్వల్‌టు జగ్జీవన్‌రాం అనబడే జగ్గుబాబు ఉరఫ్ బాబూజీగారు ముచ్చటగా మూ....డు.... మువ్వురు పడకొండోసారి పార్టీ ఫిరాయించడానికి ముస్తాబవుతున్నారట. ఢిల్లీలో జగ్జీవన్ రాంగారికి అయ్యగారి అత్యవిపంటువులో విజాయతి అన్నవదంకళ్ళలోవత్తుదేసుకొనివెతికినా కనబడే వి కాదుగనుక, వారు ఎన్ని పార్టీలు రంగరంగేళిగా రంగులు మార్చినా మనలో ఒక్కరు ఆశ్చర్యపడకపోవడం ఆశ్చర్య మేమీకాదు. "ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికా రంగుపూని" పద్యం గడుపుకోవడం శ్రీవారికి వెన్నతోపెట్టిన విద్యకదా! కాంగ్రెసు మహారాజకీయ పాఠశాలలో ఆ అంటే అవకాశవాదం, ఆ ఆంటే అక్రమపక్షపాతం అంటూ ఆవిర్భ్రమంలో విలువన్ని నేర్చుకొన్న ఆచార్యదేవుడు జగజ్జీవనుడు. ఆయనకు పార్టీలు మార్చడమనగా ఎంగిలి మాసిన చొక్కా మార్చినంత, అరిగిన చెప్పులు విడిచినంత, విరిగిన కుర్చీ వదిలినంత!

ఎప్పుడు ఏపార్టీలో దూరితే, ఎవరి ప్రక్కన చేరితే ఎంతెంతలాభ మున్నదీ లెక్కలుకట్టి అచ్చితంగా చెప్పగలిగిన పంటలో జగ్గుబాబుగార్ని మించినవారెవరూ ఆసేతుహిమాచలంలో మరొకరు దొరకరని ప్రతీతి. అంతే అర్థమేమిటండీ? అచ్చమైన అవకాశవాదంలో, కత్తిలేని స్వార్థ రాజకీయపు జెట్టుగడలలో, కరడుగట్టిన అధికార వ్యామోహంలో అయ్యగారు ఆరితేరినవారు అన్నమాట! మరి అనుదని అర్హతతో మహానాయకుడుగా



వెలామణిఅవుతూ, 1948 నుంచి కేంద్ర మంత్రిగా అంగరంగపై భోగంగావెలిగిన బాబూజీ 1977 ఫిబ్రవరి 2 తేదీన హఠాత్తుగా కాంగ్రెసును కాలదన్ని మంత్రిపదవికి రాజీనామా యివ్వడంతో ఈ అవకాశవాదం ఆకాశాన్ని అంటినట్టయింది. పైగా అప్పట్లో ఆయన

—కొరవ 10వ పేజీలో

COLOUR, BLACK & WHITE

T. V. SETS

SALES AND SERVICE



DEALERS
PHONE 25429

STEREO SOUNDS
TRUNK ROAD, NELLORE-524001

Our Service tells the difference

EXHIBITION CUM GRAND REDUCTION SALE FROM 13-9-83 TO 28-9-83 ONLY

LEGWEAR

READY MADE PANTS & JEANS BY RAYMOND'S

MODERN STORES
TRUNK ROAD
NELLORE.

నకిలీ వైద్యులు

ఏ ప్రత్యేక అర్హతా లేకున్నా, 'సెక్స్ స్పెషలిస్టు' లనే బూటకపు బిరుదు తగిలించుకొని, 'సెక్స్ క్లినిక్' లంటూ నడుపుతూ, అమాయక ప్రజలను మోసంచేస్తున్న నకిలీ వైద్యుల్ని అరికట్టేందుకు, త్వరలో ఒక చట్టం రూపొందించబోతున్నామని ఆరోగ్యశాఖ మంత్రి రామమునిరెడ్డి గారు శాసనసభలో ప్రకటించారు. అటువంటి చట్టం కర్నాటకరాష్ట్రంలో అమలులో ఉందట; అక్కడికి అధికారులను పంపి, వివరాలు సేకరించి, ఒక సమగ్ర చట్టాన్ని రూపొందిస్తామనికూడా ఆయన చెప్పారు.

సెక్స్ స్పెషలిస్టులమని చెప్పుకునేవారు ఇటీవలికాలంలో కూడా పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నారు. పట్టణాలలోనే కాదు; గ్రామప్రాంతాలలో కూడా ఈ రకం నకిలీ వైద్యులు తయారై జనాన్ని మోసగిస్తున్నారు. వీరు సెక్స్‌కు సంబంధించిన ఏ వ్యాధినైనా నయం చేస్తామంటూ ఎందరో అమాయకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. సెక్స్ వైద్యంతో కాదుకదా; ఏ వైద్యంలోనూ కనీస పరిజ్ఞానం కాని, విద్యార్హత కాని లేని ఈ బూటకపు వైద్యులు ప్రజల అజ్ఞానాన్ని అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణంగా సెక్స్‌కు సంబంధించిన వ్యాధులను, సమస్యలను, సందేహాలను చాలామంది గోప్యంగా ఉంచుకొంటారు. అదేదో సిగ్గుపడాల్సిన విషయంగా భావిస్తారు, భయపడతారు. అటువంటి అమాయకులు ఈ బూటకపు వైద్యుల వలలోపడి సర్వనాశనమైపోతున్నారు. ఈ సెక్స్ స్పెషలిస్టుల 'వ్యాపార ప్రకటనలు' చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. పత్రికలలోనే కాదు; కరపత్రాలద్వారా, గోడలమీద రాతలతో వీరు విపరీతంగా ప్రచారం చేస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారు. ఈ విధంగా ప్రకటనలు చేయడం చట్టప్రకారం నేరమే అయినా, అడిగే వారులేరు, అదుపుచేసేవారూ లేరు. చట్టం లేకపోవడంవల్ల సెక్స్ క్లినిక్కులను అదుపు చేయలేకపోతున్నామంటున్న ప్రభుత్వం, చట్టంవున్నా ఈ నకిలీ వైద్య వ్యాపార ప్రకటనలను ఎందువల్ల నివారించలేకపోతున్నదో అర్థంకాదు.

సెక్స్ క్లినిక్కులు, సెక్స్ స్పెషలిస్టులు యింత విచ్చలవిడి కావడానికి ప్రజల అజ్ఞానమే కారణం. ఈ దేశంలో సెక్సుకు సంబంధించిన విజ్ఞానం- సెక్సాలజీ- ఒక సమగ్ర శాస్త్రంగా అభివృద్ధి చెందలేదు. లైంగిక శాస్త్రానికి సంబంధించిన అనేక అపోహలు మనలో ప్రబలంగా ఉన్నాయి. అందువల్లనే నకిలీవైద్యులు తయారై, ప్రజల్ని బాహాటంగానే దోచుకోవగల్గుతున్నారు.

మొత్తం మీద ఈ సెక్స్ స్పెషలిస్టులమని చెప్పుకునే బూటకపు వైద్యులు సమాజానికి పెద్దపురుగులుగా తయారవుతున్నారు. వీరేకాదు; ఏ వైద్యశాస్త్ర పరిజ్ఞానమూ, పరిచయమూ లేకుండా, అక్కడక్కడ చెలామణి అవుతున్నవారూ కోకొల్లలుగా ఉన్నారు. మంత్రతంత్రతాయెత్తు వేసేవారి ప్రజలలోని అజ్ఞానం, అంధవిశ్వాసాలే వీరికి జీవనోపాధి అవుతున్నాయి. ఈ నకిలీ వైద్యులు నయం చేయడానికి వీలుకాని జబ్బు అంటూ వుండదు. పైగా, అది ఎంత ప్రమాదకరమైన, క్లిష్టతరమైన వ్యాధి అయినా, దాన్ని వీరు నయం చేస్తామంటూ నమ్మబలుకుతారు. తీరా జబ్బుముదిరి ప్రాణంమీదికి వచ్చినప్పుడు, ఏదో సాకుచెప్పి రోగిని హాస్పిటల్‌కు సాగనంపుతారు. నకిలీ వైద్యులలో తరచు జరుగుతున్న తతంగం ఇది. చిత్రమేమిటంటే, ఈ నకిలీ వైద్యుల మోసం ఒకసారి బయటపడినా, ప్రజలు మళ్ళీమళ్ళీ వారి వద్దకే చికిత్సకోసం వెళ్తుంటారు; మళ్ళీ మళ్ళీ మోసపోతూనే ఉంటారు. ముఖ్యంగా ఎటువంటి వైద్య సౌకర్యమూలేని గ్రామీణప్రాంతాలలో ఈ నకిలీ వైద్యులు రాజ్యం ఏలుతున్నారు.

వీరిని అరికట్టడానికి కూడా ఏ చట్టమూలేదు, నకిలీ వైద్యులవల్ల నష్టపోయినవారు ఫిర్యాదుచేస్తే, వారిపై చర్య తీసుకోవడానికి అవకాశంవుంది. అంతేకాని, నకిలీ వైద్యులను లేకుండా చేసేచట్టమేదీ అమలులేదు. ప్రభుత్వం సెక్స్ స్పెషలిస్టులు, సెక్స్ క్లినిక్కులను నివారించడానికి ప్రత్యేకంగా ఒక ఒక చట్టం తీసుకురావలసి ఉంటుంది. మొత్తం వైద్యరంగానికే ఒక చీడలాగా పట్టిన ఈ నకిలీ వైద్యులందరిమీదా చర్య తీసుకోవడానికి చట్టం రూపొందించడం అవసరం. ఏ విద్యార్హతా లేకుండా వైద్యం చేయడం నేరంగా చట్టం రూపొందిస్తే అది సమగ్రంగా వుంటుంది. ప్రభుత్వం సెక్స్ క్లినిక్కుల అదుపుకోసం చేయతలపెట్టిన చట్టాన్ని నాటు నకిలీ వైద్యులందరికీ అన్వయింపచేయగల్గితే అది ప్రజారోగ్యానికి రక్షణగా ఉంటుంది.

రైతులకు క్రాస్డ్ చెక్కులివ్వాలా?

తుపానులో నష్టపోయిన రైతులకు సహాయం అందచేయడానికి ఎంత తటపటాయింపు. ఎంత తతంగం. ఎన్నిసార్లు పేర్లు, ఎన్నిదేవ్రాతలు! ఎకరాకు 150 రూపాయలు యివ్వడానికి జరుగుతున్న హంగామా చూస్తుంటే, రైతుల్ని ఈ ప్రభుత్వం నమ్మలేకుండాపుందా అని పిస్తుంది. క్రాస్డ్‌చెక్కులిస్తున్నారు. అది రైతులను తికమక పెడ్తుంది. బ్యాంకులో

జనవాణి

కరెంట్ అకౌంట్ వుండే రైతులెంత మంది వుంటారు? కరెంట్ అకౌంట్ లేనివారు. మరెవరినైనా పట్టుకొని, వారి అకౌంట్‌లో చెక్ వేసుకొని, తర్వాత డ్రా చేసుగోవాలట. ఎంత అవస్థ యిది? కరెంట్ అకౌంట్ వున్న ధనవంతుల్ని అడిగితే, తమ ఇన్‌కంటాక్సు యిబ్బందులంటా మంటున్నారు. పైగా బ్యాంకు సౌకర్యం ఎన్ని గ్రామాలలో వుంది?

క్రాస్ చేయకుండా చెక్కులిస్తే ప్రభుత్వానికేమి నష్టమో తెలియదు. రైతులు మోసం చేస్తారని అనుమానమా? ఎంతమంది మోసం చేస్తారు? ఎక్కడో మోసం జరుగుతుందని రైతులందర్నీ యిబ్బంది పెట్టడం ఏమిన్యాయం? న్యాయంగా వేసి, తనిఖీచేసి జాబితాలు తయారు చేశారు కదా; ఇంకా మోసం జరుగుతుందనే అనుమానం ఎందుకు?

మరొకవిషయం: ఇటీవల వ్యవసాయ

—కొరవ 6 వ పేజీలో

Best for Business

A Beautiful Premises Available

Near Trunk Road

Apply to
Advt. Box No. 346
ZAMIN RYOT
NELLORE

తద్దినంటే చేదా?

"తద్దినం పెట్టాలా- అందుకు హద్దంటూ వద్దా?" అంటూ వ్యంగ్యాత్మకంగా నడుగుడు (ఆగస్టు 28 తేది), సాగించారు 'సగోతుడు'. బాగుంది. రద్దు వద్దనేవారే కాదు; బావాలనేనూ కూడా కానేవు నవ్వు కోడానికి బాగుంది.

మేము-మీరు

జతే విమర్శ ఎప్పుడూ ఏకపక్షంగా వుండకూడదు, పూర్వాపరాలు, మంచి చెడులు అన్నీ విమర్శించాలి. కాంగ్రెస్

—కొరవ 6 వ పేజీలో

ముస్తాబులో మార్పు!



సర్వకాల అకర్షణీయమైన కేశాలలో

లోధ్ర

శాకాహార ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇస్తున్నది.

ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మా కాలుకు పంపండి.

పేరు: ....

చిరునామా: ....

.... PIN ....

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

హైదరాబాదులో నెల్లూరు భోజనం

మీరెక్కడకెళ్ళినా నెల్లూరు భోజనం నెల్లూరు భోజనమే! దానికొక ప్రత్యేకత రుచిలోకానివ్వండి, శుచిలోకానివ్వండి, మీకు హైదరాబాదులో మన నెల్లూరు మాంసాహార భోజనం దొరకలేదనే సమస్య ఇప్పుడులేదు అన్ని ప్రదేశాలకు అందిపుచ్చుకున్నట్లున్న మా రెస్టారెంటుకు రాండి.

మీరే చెప్తారు నిజంగా నెల్లూరు భోజనమని

హోటల్ ఇందూ A.C. డీలక్స్

శాకాహార మాంసాహార భోజనశాల

రిజర్వు బ్యాంకు ప్రక్కన :-: సెక్రెటేరియట్ రోడ్డు

హైదరాబాదు

THE KOVUR COOP. SUGAR FACTORY LTD., NELLORE.

TENDER NOTICE

The Kovur Coop. Sugar Factory Ltd., Nellore invited sealed tenders from the reputed fire-wood Contractors for supply of 800 M. T. of Forestwood or Tamarind varieties of Firewood to the Factory Site. The sizes of Firewood should be 3 feet long and 1 feet dia.

Sealed tenders shall be addressed to the Managing Director, the Kovur Coop. Sugar Factory Ltd., P. B. No. 43, Nellore-524 005 and reach to this office on or before 24-9-1983.

The decision of the Managing Director shall be Final. Managing Director reserves the right to accept or reject or cancel any or all tenders without assigning any reasons.

MANAGING DIRECTOR.

ఘోరం ఘోరం !!

హాస్టళ్ళా ఇవి ఘోస్టళ్ళా?

పిల్లలతో సాంఘిక సంబంధ మాత్రమున్న వారికే వీటి బాధలు తెలియవు. ఎంతలా ధ్యాస్నింగా పడుస్తున్నాయో మొత్తుకుంటూ. గూడూరు హాస్టళ్లను చూస్తే తెలిసిపోతుంది. మొత్తూరు చూసి వచ్చిన తరువాత హాస్టళ్ళకు పదకొండు నెలలుగా వాళ్ళనక్కరలేదు. ఎందుకనుకుంటున్నారా? అంటే, అంటువ్యాధులున్న వార్డెన్ను పంపాలంటే చేశారు. మళ్ళీ ఆ స్థానంలో ఎంతకాలం ఎవర్ని నియమించరనేది. ఎంపికయినా ఎక్కడ వేస్తారో గానీ ఎవర్నీ నియమించరట. అంటే పదకొండునెలలుగా మనమెంపిక్కాయలేదు ఎక్కడో ఒకరిద్దరు ఉద్యోగులేరా? అన్నట్లు ఉద్యోగులంటే మీకొచ్చిన సందేహం వీరిదంటే ఈ చేరంతా:

మొత్తూరు హాస్టల్ కొంతవరకు వున్నా తరువాత్లో తలదాచుకోవడానికి ఎందుకనిపించలేదు. ఆ కారణంగానే అంతమంది త్రంగా వుంటారు. వైగా హాస్టల్లో చేరక అప్పుడప్పుడే పిల్లకాయలు రావటం లేదని పిల్లకాయలు వస్తారట వాళ్ళు చెప్తున్నారు. ఈ రకంగా తరగతి సుమారు 7 తరగతి దాకా తలా పాతిక మంది; ఆపైన 10తరగతిదాకా ఇరవైమంది ఉన్నారు. గూడూరు హాస్టల్లో నిరుడు పదిహేనిండ్లగాను ఒకేఒక నెలలో ముప్ఫై కట్టు. విద్యార్థినులు అడిగితే వార్డెన్లు ధారాళంగా ఇవాలిస్తుందట. అయినా అమ్మాయిలు తీర్థానికుండా, పబ్లిక్ పరీక్షలకెళ్ళి వీరాకించగా; ఆగస్టు 17 తేదీన ఈ పట్టణంలో రు2500లు ద్రాక్షేనుతుని కొనుక్కు వారు చెప్పారట. ఆరోజు ఏమైంది అని విద్యార్థినుల అడుగుతున్నారు.

పాంపిక సంబంధమున్నవారిని ఈ విధంగా వేధిస్తే, చిన్న మచ్చలేదు చేయరని, వకాలంలో పిల్లలు పెట్టిన పెట్టిక పోవడంవల్ల మంచి రు చేయలేమని చెప్పారు; దుర్వినియోగం జరిగిందనడం వెకిలితనమూ చెప్పారు. దుర్వినియోగం అయిందో కాదో, అది అడుగండి. అన్నిహాస్టళ్ళలో చిన్న, రంగు నెలవగైరాలకుగాను విద్యార్థులు యిచ్చే డబ్బు నెలనెలకుగాను యివ్వడం లేదని వాళ్ళు చెప్తున్నారు. ఈ డబ్బు తరగతి మంది 7 తరగతి దాకా తలా పాతిక; ఎనిమిది 10తరగతిదాకా రు10లు ఉన్నారు. గూడూరు హాస్టల్లో నిరుడు పదిహేనిండ్లగాను ఒకేఒక నెలలో యిచ్చారట. విద్యార్థినులు అడిగితే వార్డెన్లు ధారాళంగా ఇవాలిస్తుందట. అయినా అమ్మాయిలు తీర్థానికుండా, పబ్లిక్ పరీక్షలకెళ్ళి వీరాకించగా; ఆగస్టు 17 తేదీన ఈ పట్టణంలో రు2500లు ద్రాక్షేనుతుని కొనుక్కు వారు చెప్పారట. ఆరోజు ఏమైంది అని విద్యార్థినులు అడుగుతున్నారు.

పాంపిక సంబంధమున్నవారిని ఈ విధంగా వేధిస్తే, చిన్న మచ్చలేదు చేయరని, వకాలంలో పిల్లలు పెట్టిన పెట్టిక పోవడంవల్ల మంచి రు చేయలేమని చెప్పారు; దుర్వినియోగం జరిగిందనడం వెకిలితనమూ చెప్పారు. దుర్వినియోగం అయిందో కాదో, అది అడుగండి. అన్నిహాస్టళ్ళలో నిరుడు

ఆ ప్రభుత్వం యిచ్చిన స్థలం ఈ ప్రభుత్వం పెరుక్కొన్నది!

నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

కర్నాటక ముఖ్యమంత్రి

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే అక్టోబరు 11 తేదీన నెల్లూరు వస్తున్నారట. ఆ రోజున యిక్కడ జయప్రకాశ్ నారాయణ్ జయంతిలో పాల్గొంటారట.

రైతులకు మొండిచెయ్యి!

తుపానులో నష్టపోయిన రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఆదవటికి మొండిచెయ్యి చూపించింది. జిల్లాలో తుపాను తాకిడికి దెబ్బతిన్న విమ్మ. అరటి వగైరా తోటలకు కలెక్టరు 36 లక్షల రూపాయలు మంజూరు చేయగా, అందులో ముక్కి మూలిగి యిప్పటికి 26 లక్షలు విడుదల చేసింది ప్రభుత్వం. ఇంకా సహాయం అందవలసిన రైతులు లక్షల సంఖ్యలో వున్నారట. ఏయే ప్రాంతంలో ఎవరెవరు ఎంతెంత నష్టపోయారన్న వివరాలన్నీ అధికారులు సేకరించి, జాబితాలు తయారుచేశారు; ఆ జాబితాల ప్రకారమే యిప్పటికి విడుదలైన 26 లక్షలు పంపకం చేశారు. ఐతే మిగతా పది లక్షల రూపాయలు మాత్రం యిచ్చే ధోరణిలో ప్రభుత్వం లేదని; ఇప్పటికి యిచ్చినదాంతో సరిపెట్టుకో మన్నట్లుందని తెలుస్తూంది.

నష్టపోయినవారి జాబితా తయారుచేసి, డబ్బు మంజూరు చేసి, కొంతమందికిచ్చి కొందరికి మంగళం పాడడమంటే. అంతకన్నా అన్యాయం ద్రోహం మరొకటుండదు. అందరూ నష్టపోయినవారే: సహాయం పొందడానికి సమానంగా అర్హులే అయినప్పుడు, కొందరికివ్వడమేమిటి మరి కొందరికి లేదనడమేమిటి: ఎక్కడిన్యాయం ఇది! పోనీ ఇక యివ్వవలసిన వారంతా సహాయం పొందరగనివారా- అంటే వారి జాబితాలు తయారుచేసింది అధికారులే కదా! పైగా ఒకటి రెండుసార్లు తనిఖీ చేసి జాబితాలు తయారు చేశారు: వారందరికి సహాయం అందచేయడం జరుగుతుందని హామీకూడా యిచ్చారు. వారూ ఏమీ కాదు: సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎన్. టి రామారావుగారే మార్చి 14 తేదీన జ. ప. హాల్లో జరిగిన సమావేశంలో తుపాను దెబ్బతిన్న రైతాంగమంతటికీ తగిన విధంగా సహాయం అందచేయగలమని నోటామాట సెలవిచ్చారు.

ఐనా ప్రభుత్వం చెప్పినమాట నిలబెట్టుకోలేకపోతూంది; రైతులకు అన్యాయం చేస్తూంది.

సిమెంటు లేదా?

సిమెంటు కొరత అంత ప్రభుత్వానికే ఏమి: ప్రజలకు ఒక్కబస్తాకూడా లేదట: ఇవ్వలేరట: రాదాను పంపకంగా సిమ్మానుర్సుకోటా(వినియోగదారులవాటా) అన్నదే రద్దుచేసిందట. ఆ రెండమ్మ, వచ్చిన సిమెంటునంతా బలహీన వర్గాల గృహనిర్మాణ పథకానికే కేటాయిస్తున్నారు. ఈ మూడునెలలకు జిల్లాకు 882 టన్నుల సిమెంటు వస్తే, అంతా కాలనీల నిర్మాణానికి కేటాయించారు; వినియోగదారులకు ఒక బస్తా సిమెంటుకూడా యివ్వడం లేదు. ప్రజలు బ్లాక్‌మార్కెట్లో బస్తాకు 65, రు 70 లు పెట్టి కొనలేక అవస్థపడుతున్నారు.

ఆ కాలనీలకు కేటాయించిన సిమెంటైనా సద్వినియోగమవుతుందా అంటే కాలనీల కట్టేకదా సద్వినియోగం కావడానికి: అటుక కావడానికి లేదట; స్వయంగా కాల్పించి కాలనీలు కట్టించాలని ఎల్.ఓ లకు ఉత్తర్వులట. అది జరిగేదేనా ఏర్పడేనా? ఈలోగా సిమెంటుమాత్రం దండిగా సరఫరా చేస్తున్నారు. పని జరగకపోయే: సిమెంటు నిల్వలు గాచేరిపొంది. ఇక 'ఎరువుల' పోర్టిక్కోయా? అట్లా చాలా చోట్ల సిమెంటు శలిగిపోతూంది. కరసైనా చోటికి కాక వినియోగదార్లకు మాత్రం యివ్వకూడదన్నది ప్రభుత్వనిర్ణయంగా ఉన్నట్లుంది. మంచిదే!

అధికారవర్గం

వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ కె. విశ్వనాథమూర్తి ప్రమోషన్‌మీద జాయింట్ డైరెక్టరుగా కాకినాడకు బదలీ అయ్యారు. మొదట ఏలూరు వేశారు: అక్కడకు వెళ్లకముందే అది రద్దుచేసి కాకినాడకు మార్చారు.

విశ్వనాధమూర్తి విజయులకి మారు పేరైన అధికారి; సౌమ్యుడు సజ్జనుడు ఆయన నవంబరు నెలలో రిటైర్ కాబోతున్నారట.

జిల్లా విద్యాశాఖాధికారిగా శ్రీ ఎగా. వెంకటసుబ్బయ్యను నల్గొండ నుంచి వేశారు. ఆయన ఒకప్పుడు మన జి. ప. లో విద్యాశాఖ డెప్యూటీ ఇన్స్పెక్టరు గావున్నారు.

డెప్యూటీ డెవలెప్మెంటాఫీసరు శ్రీ బి.పి.ఎల్. నరసింహారావును అమ్మంతు బదలీచేసి. ఆయన స్థానంలో అనంతపురంనుంచి శ్రీ పి. కొండయ్యను వేశారు. జిల్లా అభివృద్ధి అధికారి (డిడిఓ) స్థానం దాదాపు సంవత్సరానికిపైగా ఖాళీగావుంది. డెప్యూటీ డి. డి. ఓ. యే ఇన్‌చార్జిగా వుంటున్నారు.

ం ం ం

ఇందుకూరుపేట తాసిల్దారు శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు 30 తేదీ రిటైరయ్యారు. గోపాలరావు నిరంతర నిజాయితీగల అధికారిగా పేరుతెచ్చుకున్నారు. పదిమందిలో మంచి అనిపించుకొని రిటైరయ్యారు.

మరొక రెండు డిగ్రీ కాలేజీలు

జిల్లాకు మరొక రెండు డిగ్రీ కాలేజీలు రాబోతున్నాయి - ఉదయగిరిలో ఒకటి, నాయుడుపేటలో ఒకటి.

ఉదయగిరి డిగ్రీ కాలేజీకి శ్రీ రాజమోహనరెడ్డి రెండు లక్షలు విరాళం యిచ్చారట; ఈ విద్యా సంవత్సరమే కాలేజీ ప్రారంభం అవుతుందని సమితి అధ్యక్షుడు ఎం. వి. నారాయణరెడ్డి తెలియజేశారు. ఇది నారాయణరెడ్డి కృషి ఫలితం.

నాయుడుపేట డిగ్రీకాలేజీ స్వర్గీయ పెనం గురవ్వశెట్టిపేర శ్రీ పెనం జయప్రకాశ్ రెండులక్షలు విరాళం యిచ్చారట. అది మహిళా కళాశాల.

ఈ సంవత్సరం జిల్లాకు మొత్తం నాలుగు కొత్త డిగ్రీ కళాశాలలు వచ్చాయన్నమాట. సంతోషించవలసిన విషయమే. ఐతే, ఒక్క ఉదయగిరి తాలూకాలోనే రెండు కాలేజీ లెందుకు? వర్రవారకొండ కాలేజీ యిచ్చారు: ఇప్పుడు ఉదయగిరి కిచ్చారు. రెండూ పోటీలమీద వచ్చిన కాలేజీలు. అంతకన్నా, ఒక సాంకేతిక విద్యాసంస్థను తెచ్చుకొనివుంటే బాగుండేది. నాయుడుపేటకు డిగ్రీకాలేజీ రావడం అవసరమే. ఐతే అదికూడా సాంకేతిక వృత్తి శిక్షణ సంస్థ అయితే మహిళలకు మరింత ఉపయోగపడేది.

జనార్ధనరెడ్డి

మాజీమంత్రి శ్రీ ఎగా. జనార్ధనరెడ్డి 10 తేదీ ఉదయం తిరుపతి మీదుగా నెల్లూరు వస్తారు: 11 తేదీ తిరుపతిలో మాజీమంత్రి అమరనాథరెడ్డి కుమారుడి పెళ్ళికి హాజరై, అక్కడినుంచి అటే హైదరాబాదు వెళ్తారు.

అరెస్టులు

చంద్రశేఖర్ రీలెన్స్ హోటల్లో గాలికృష్ణారెడ్డిపై జరిగిన హత్యాప్రయత్నంలో ఎ. అశోక్‌రెడ్డి: మల్లి, కిరణ్ అశోక్, బాబు అనే మరొక నల్గురిని అరెస్టు చేశారు. అశోక్‌రెడ్డిని బెయిల్‌మీద విడుదలచేశారు: తక్కిన వాళ్లను రిమాండుకు పంపారు.

ఈ కేసులో అరెస్టు కావల్సినవారు మరొక ఇద్దరు వున్నారట.

జమీన్ రైతు స్థలంపై ప్రభుత్వ నిర్ణయం

'జమీన్ రైతు'కు 1981 లో ప్రభుత్వం దర్గామిట్ట ప్రాంతంలో యిచ్చిన 60 సెంట్ల స్థలాన్ని 'తెలుగుదేశం' ప్రభుత్వం రద్దుచేసింది. రద్దు ఈ ప్రభుత్వానికొక మద్దు కాబట్టి, అందులో ఆశ్చర్యమేమీలేదు.


ఐతే అందుకు ప్రభుత్వం చెప్తున్న కారణాలుమాత్రం విడ్డూరంగా వున్నాయి. 'జమీన్ రైతు'కు 60 సెంట్లు యివ్వడం వల్ల ఆ స్టేడియంకు తీరని నష్టం కల్గుతుందట; దాదాపు 22 ఎకరాల మొత్తం విస్తీర్ణంలో ఈ 60 సెంట్లు యిచ్చేస్తే, తక్కిన 'ముక్క' స్టేడియం నిర్మాణానికి చాలదట: అందువల్ల స్టేడియం రూపురేఖలే మారిపోయి వికృతంగా తయారవుతుందట- ఇవీ ప్రభుత్వం పేర్కొంటున్న కారణాలు.

స్టేడియంకు వినంగానే తీరనినష్టం కల్గేదియితే ప్రభుత్వనిర్ణయాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ జమీన్‌రైతుకిచ్చిన స్థలం స్టేడియం మధ్యలో కాదు: ముందుభాగంలోనూ కాదు. ఒక మూల, మారుమూలవుంది పైగా ఆస్థలం ముందుగెస్ట్‌హౌస్ వుంది: మ్యూజియం కూడాస్థలం కేటాయించివుంది. గెస్ట్‌హౌస్‌కు మ్యూజియంకు స్థలాలు యివ్వకుండా, ఒక జమీన్ రైతుకు మాత్రమే యిచ్చివుంటే. అది స్టేడియంకు అవరోధంగావుండే వుండేది. కానీ యివ్వడం మ్యూజియం స్థలం కూడా రద్దు చేసినా, గెస్ట్‌హౌస్‌ను పడగొట్టలేరు. అది స్టేడియంకు అడ్డుకావచ్చుడు. ఎక్కడో దాని వెనకభాగంలో యిచ్చిన స్థలం మాత్రం అడ్డమెట్లా అవుతుంది? ఈ 60 సెంట్లతోనే స్టేడియం రూపురేఖలు మారిపోయేటయితే, ముందున్న కస్టెంబోర్డు మాటేమిటి? వెనకవున్న పోలీసుబాయర్ హాస్టలు వగైరాల సంగతేమిటి? వాటన్నిటికీలేని అభ్యంతరం. అవరోధం ఒక్క 'జమీన్ రైతు' విషయంలోనే వచ్చిందంటే అంతరార్థమేమిటో తెలుస్తూంది కదా!

'జమీన్‌రైతు' స్వర్ణోత్సవ సందర్భంలో- యాభయ్యేళ్ళ సేవకొకగుర్తింపుగా- ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన కానుక యిది. నెల్లూరు 'హిందూ' విలేఖరి వ్రాసినట్లు కలెక్టరు ఇచ్చింది కాదు: దాన్ని గౌరవించే పాటి సంస్కారం ఈ ప్రభుత్వానికి లేకపోతే పోయింది. కానీ అందుకేవో కారణాలు చూపి. స్టేడియంమీద శ్రద్ధతోనే ఇదంతా చేస్తున్నామనడం మాత్రం నాటకం. స్టేడియం నిర్మాణంమీద అంత శ్రద్ధ వస్తేవుంటే, కిరిపిలా కేంద్రాన్ని అక్కడ స్థాపించడానికి ఎట్లా అనుమతి యివ్వదలిచారు: అది స్టేడియం నిర్మాణానికి అవరోధంకాదా? అది స్టేడియం రూపురేఖల్ని మార్చేదికాదా?

ఇచ్చినస్థలాన్ని పెరుక్కుంటామంటే మాకు బాధలేదు. ఈ ప్రభుత్వం అంత కంటే విస్మలగా ఉదాత్తలగా వ్యవహరించగలదని మేము ఏనాడూ అనుకోలేదు. ఆశించనూలేదు. కానీ ఒక స్థానిక వారపత్రిక అనేక కష్టనష్టాలకు గురి అవుతున్నా పత్రికా వ్యాసంగాన్ని నిలకడగా నిలబడమేకాక ప్రజాజీవనంతో తాదాత్మ్యంచెందుతూ, ఒక సజీవపత్రికగా యాభయ్యేళ్ళు మనగలిగి, గొప్పగా స్వర్ణోత్సవం జరుపుకొంటే; రాష్ట్ర గవర్నరంతటివారు ఆ స్వర్ణోత్సవ సభలో పాల్గొంటే; ఆ సందర్భంగా ప్రభుత్వం కొంతస్థలాన్ని ఆ సంస్థకు కానుకగా యిచ్చి గౌరవిస్తే. ఇదేమీ వార్తగా కనబడని 'హిందూ' పత్రికకు. యిచ్చిన స్థలాన్ని పెరుక్కొన్న కక్కుర్తివని మాత్రం గొప్పవార్తగా కనబడి, నెల్లూరు మంచి అనుమేహాలంమీద మద్రాసుకు సమాచారం అందచేసి, 5 తేదీ వార్త 6 తేదీ సంచికలోనే ప్రచురింపబడిందంటే, మన నెల్లూరు విలేఖరులకు ఎంత అక్కసుగా, అసూయగా, కుళ్ళుగా వుందో నని ఆశ్చర్యంకల్గుతూంది.

ప్రథమ వర్ధంతి ఆహ్వానము



భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వాములవారి

ప్రథమ వర్ధంతి సెప్టెంబరు 1 వ తేదీ పోపువారము శ్రీవారి పాదసేవకు మాకాని వెంకట్రావు బ్రాహ్మణవీధి, మూలాపేట గృహమున శ్రీవారి భక్తు, సేవకుల సహాయ సహకారముతో జరుగును. తలుపూరు నుండి శ్రీ నారాయణదాసుగారు, ఘుమనూరు నుండి పదేపాలు బాబాగారు విచ్చేయుదురు. శ్రీవారి సంతర్పణ జరుగును. భక్తులెల్లరూ విచ్చేయ ప్రార్థన

-మాకాని వెంకట్రావు

కాకుపల్లి బిట్-II మాదరాజా గూడూరు గ్రామపంచాయతి

టెండరు

మా పంచాయితీకి ఈ క్రింద ఉదహరించిన వస్తువుల సప్లయిచేయుటకు అధికారు కంపెనీలనుండి టెండర్లు తే 24-9-1983 ది ఆదివారం సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. టెండర్లు వేయునప్పుడు రు 50.00 లు డిపాజిట్లు చేయవలెను. ఆర్డరు యివ్వబడిన వారికి తప్ప, మిగతా టెండర్లు అప్పుడే వాపసుచేయబడును. ఇవిగాక వేసంపు వస్తువులు అన్నియు.

4" ట్యూబ్‌లైట్లు, విక్సర్లు.

40 W. బల్బులు. 4" ట్యూబులు

చోకులు. స్టార్టర్లు, స్విచ్‌లు.

1/18 కావర్ వైరు. మొదలగునవి.

ఉప్పల వెంకయ్య.

సర్పంచ్. మాదిరాజాగూడూరు

వేలం

నెల్లూరు జిల్లా. చిట్టగుంట రైల్వేకాంపౌ నెం: 3.241 లో గల ఇల్లు మరియు ఖాళీస్థలము అల్విన్ అండ్ కంపెనీ. మద్రాసు వారి తరఫున జి. ఓ. నెం. 135/76 ఆదేశముల ప్రకారము. అదే ప్రదేశమునందు. అఫిషియల్ ఎసైనీ. హైకోర్టు. మద్రాసువారు తే 22-9-83 ది ఉదయం 11 గంటలకు వేలం వేయుదురు.



అమలాపురం ప్రిన్సిపల్ సబ్ కోర్టులో
O. S No. 347/82
Between :
కొప్పర్తి వెంకట్రాజు ... —వాది
కుంచే నారయ్య వగైరా —ప్రతివాదులు

ఈ కేసులో ప్రతివాదులకు దావా సమను నిమిత్తం తే 16-9-83 దిన వాయిదా అయియున్నది. ఆక్షేపణ యున్నచో మీరలు ఆరోజు ఉదయం 11 గంటలకు పై కోర్టు వారి యెదుట తెలియపర్చవలెను. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.

—నల్లా సూర్యనారాయణమూర్తి, అడ్వొకేటు

శ్రీ కాళహస్తి ప్రధాన జిల్లా మునసబువారి కోర్టులో
O S. No. 16/1983
స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా (ఎ.డి.బి) శ్రీ కాళహస్తి —వాది
సైపూరు బోయయ్య వగైరాలు —ప్రతివాదులు

To D 2—ఇ. దుబగుంటయనం
—నోటీసు ప్రకటన—

పై దావాలో వాది స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా (ఎ డి బి) శ్రీ కాళహస్తి బ్రాంచివారు ప్రతివాదులపై Demand promissory note Hypothecation Agreement బాకీ నిమిత్తం దావా దాఖలు చేసియున్నందున సదరు 2వ ప్రతివాదికి దావా సమన్లు కోర్టు ద్వారాను పోస్టు ద్వారాను పంపియు జారీ కానందున తేది 27-9-83 వరకు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు నోటీసు వాయిదా వేసినారు కనుక పై తేదిన 2వ ప్రతివాది పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరు కావలెను. లేని యెడల వారి పరోక్షమున దావా తీర్మానించబడును. వాయిదా తేది 27—9—83

—ఇ. సత్యనారాయణ, వాది అడ్వొకేటు.

పండుగలకు
పెళ్ళిళ్ళకు
అందరికీ
అందుబాటులో
అన్ని సైజుల
రెడీమేడ్ దుస్తులకు
భరణీస్
టైలరింగ్ అండ్
16/44, మేడవారి
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ నెం 3444

శివారెడ్డి పద్యాలు

ముసలితనం

మినమిన తగ్గెను బుగ్గలు,
చిదుకు హాము లంటోలు కనులు లెట్టబడినవి
రసమా యేమాట, బోరా!
ముసలితనము ఏమి దావిరోకితనమా!

పిల్లలకు తిరము పెరింత గడ్డోల్లి
తల్లిరోటు మాటు పిల్లవాళ్లె
ఇంతలోనె ఏపటా గొంతుగోశాడు
పాడు జేసినాడు వడుమతనము!

ముట్టుకుంటె దార్యే ముఖము చిట్లిస్తుంది.
తాకబోతె పెంట్నె తప్పుకుంటది
అందరాదు బ్రతికి వృద్ధాప్యమొద్దూరి
ఉరుకు నెత్తురొంట్లో వుడిగినాక!

కోరబోను యెమ కోట్లార్థి ద్వాప్తి,
ప్రాకులాడ లేను పదవులకొరకు
పల్లెటూరికైతే పాడు వృద్ధాప్యమ్ము
ఏడిదాపుకంటె పాడుపీడ!

ఏటిపాలైంది యౌవ్వనముకాస్త
పాడుబడిపోయింది పడుచుదనము
కట్టకడి పచ్చి నట్టింటగూర్చుంది
ముసలితనము దీపముంచుకొయ్య!

మగ్గుబు బెంది ముదిరిందితలకాయ
బయటనావలంటె భారపిగ్గు
మాపురేపు మంకమంచంలో గూర్చుని
ఏపదంగ కాలమెల్లబుత్తు!

ఏ.బి.బియ్యన్సీలు, ఎంఎస్సీతేలాడి
పండలాడి, ముసలివాళ్ల కుర్ర
వాళ్లజేసె డాక్టర్ వైద్యులొక్కడు లేడు
చెత్తలకు తావు వృత్తగాదు!

హోజు కీర్ణ మద్దు ముచ్చట్లపైవింత
భ్రాంతి తగ్గలేదు దార్యపైన
ముట్టబోము కీల ముమ్మూర్తి మూర్తార్థ
వార్ధకమ్ము మాటవరసకన్న!

హైదరాబాదు లేఖ (మొదటి పేజీ తరువాయి)

నెరవేరుతాయి. అందువల్ల వారు ఉపేంద్ర గిచినగీదులోనే వుంటారని పార్టీ వర్గం వారు చెబుతున్నారు. ఈ అవకాశాన్ని వాడుకొని శాసనసభ్యులలో బలాన్ని పెంచుకుంటే భవిష్యత్తులో రామారావు తర్వాత రాష్ట్రముఖ్యమంత్రి కావాలనే మార్పు ఆలోచనతోనే ఉపేంద్ర, తనకు అడ్డుగా వుండకూడదని. పత్రికారిపతి అండతో "ఆపరేషన్ వాస్కర పథకాన్ని" ప్రారంభించారని అంటున్నారు. ఇందులో సాధ్యాసాధ్యాల మాట ఎలావున్నా ఆలోచన మాత్రం అద్భుతంగా ఉదేవని. భాస్కరరావును ఎట్టి పరిస్థితులలో ముఖ్యమంత్రిగా కానివ్వకూడదని, రామారావు తర్వాత ఎవరు అనే ప్రశ్నవస్తే కొత్తగా నాయకత్వాన్ని ఎవరినైనా తయారుచేసుకోవాలని దాల్కాకాలం కింద చే పత్రికాధిపతి తన సన్నిహితులతో అన్నట్లు తెలిసింది. భాస్కరరావు ఏనాటికైనా తనకు ప్రతిబంధకంగా తయారుకాగలడని పత్రికాధిపతి ముందే ఆలోచించి, ఆనాడు తెలుగు దేశంపార్టీ ప్రారంభించగానే ఉపేంద్రను బలవంతంగా రైల్వే ఉద్యోగం మంచి మాన్పించి పార్టీలో చేర్పించాడని వినికిడి. ఈసమయంలో బాగాగానే రామారావుకు ప్రధానిపదవి ఆశచూపించి. ప్రతిపక్షం ప్రంటుకు నాయకత్వం వహించే అవకాశం కోసం ప్రయత్నించాలని ఉపేంద్ర ఢిల్లీపీఠంపైన ఆయన దృష్టిని మళ్ళించడానికి యత్నిస్తున్నట్లు పార్టీవర్గంవారు చెప్పారు. రాష్ట్రసమస్యలను పరిష్కరించకుండా జాతీయస్థాయి రాజకీయాలలో రామారావు మునిగిపోవడం భాస్కరరావుకు ఇష్టంలేదని, ప్రజలు ఓటువేసి గెలిపించింది రాష్ట్రాభివృద్ధికి పాటుపడడానికేనని ఆయన చెపుతున్నప్పటికి ముఖ్యమంత్రి వినిపించుకోవడంలేదని తెలుస్తున్నది. ఇటువంటి అనేక కారణాలవల్ల రామారావుకు భాస్కరరావుకు మధ్యవున్న అగాధం రోజురోజుకు పెరుగుతున్నది. ప్రస్తుతం అది రూపుమాపే దశను కూడా దాటిపోయి రాటికి అవకాశాలు మృగ్యమయ్యాయి. కాబట్టి బలవంతపు కాపురం ఎక్కువకాలం కొనసాగదని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు.

జనవాణి
(3వ పేజీ తరువాయి)

కాఖవారు ఎకరాకు రు200లు ఎక్కువ ఎంపకించేవారు. అదొక ప్రపంచవింత. అరటి పెట్లుకు డై అమోనియంపాస్ఫేటు ఇచ్చి, వాటికి డై అమోనియంపాస్ఫేటు వేయాలని వ్యవసాయశాఖ ఏనాడైనా సూచించిందా? డై అమోనియం ఫాస్ఫేటు అమ్ముడు కాకపోతే మాకు తగలగట్టాలా? అదీ ఎన్నటికో పాతవరుకు: పైగా ధర ఎక్కువ. 50 కె.జి. బస్తా రు180లు: దాంతోపాటు రు5లు మామూలు. బజారులో 40 కెజిలు బస్తా రు128కి యిస్తున్నారు. 50 కె.జి.లైతే రు160లు అవుతుంది. సర్కారువారు సరఫరా చేసినందుకు రు20లు రైతుకి జుల్మానా కాదోలు.

—ఒక సామాన్యరైతు

ఎన్నాళ్ళీ వెనకదుగు?

వ్యవసాయపరంగా ఇతర జిల్లాలతో పోల్చిచూస్తే, నెల్లూరు ఎంతో వెనకబడి వుందన్న విషయం అందరికీ తెలిసిందే. అనా ఈ వెనకడుగును ముందుకు వేయించాలనే ప్రయత్నం ఎవరూ చేయకపోవడమే విచారకరం. నెల్లూరులో ఎందరో సం

వస్తున్నారు. ఎంతోమంది హైదరాబాదు వచ్చి పిన్నంపిరిగా తమ్ము తము చేస్తుంటారు. అతే వారిలో ఏంమనల్లో జిల్లా అభివృద్ధికి కృషిచేయాలనే భావమే కనబడదు.

మెడికల్ కాలేజి స్థాపించుకోవాలన్న కోర్కె చాలాకాలంగా నెల్లూరీయులకు వుంది. కానీ పట్టుదలగా ప్రయత్నం మాత్రం జరగలేదు. అధికారులు తలా కొంత విరాళంయిస్తే మెడికల్ కాలేజి స్థాపించడం దుస్సాధ్యంకాదు. అసద్య డాక్టర్ ఎం. ఆదిశేషారెడ్డిగారు ఒక మంచిపథకం సూచించారు. ప్రభుత్వ అవసరంలేకుండా మెడికల్ కాలేజిని స్థాపించి నిర్వహించవచ్చునని ఆయన సూచించారు. ఆయన పథకం అద్భుతంగా వుంది. అతే ధానిగూర్చి ఎవరైనా ఆలోచించారా? కనీసం నెల్లూరులోని విద్యాధికులందరూ ఒకచోట సమావేశమై, ఆదిశేషారెడ్డిగారు సూచించిన పథకాన్ని చర్చించారా? ఎందుకో నెల్లూరీయులలో ఒకసిధమైన సబలం. పరిస్థితి ఏర్పడింది. అది పోతేకే జిల్లా బాగుపడదు.

హైదరాబాద్ —ఎస్. రాజేంద్రరెడ్డి

మేము-మీరు
(1వ పేజీ తరువాయి)

హయాంలో కార్పొరేషన్లు వరైరాలు తామరతంపరగా పెరిగిపోయాయి. శాసనసభ్యులకు పదవులు పంచిపెట్టే కేవలం పరింగా వుండుండనే భ్రమలో పాపం, అంజయ్యగారు ఇన్నన్ని కార్పొరేషన్లు ఏర్పాటుచేశారు. ఆ కార్పొరేషన్లు ఎందుకున్నాయో ఏమిచేస్తున్నాయో ఎవరికీ తెలియదు; [illegible]

ఉదాహరణకు. [illegible] ప్రణాళిక క్రింద [illegible] ప్రాంతీయ అభివృద్ధి [illegible] ఉన్నాయి. ఆ మండలి [illegible] సమతులేవు. మహిళల [illegible] సంస్థలు మగువు కానవస్తున్న [illegible] మంత్రిత్వపైన పోర్ట [illegible]

విన్నింటియుచ్చి కృష్టిపరచదానికిత న్ని. ఎందుకైనా పనికొచ్చే పేరా అవి? ఐదేళ్ళు పెన్నకూడు రామచంద్రారెడ్డిగారు కోస్తా అభివృద్ధి మండలి చేర్మన్‌గా వున్నారు. చిన్నమెత్తు పని చేయగలిగారా? ఆయన్ను తప్పు ఎంచడంలేదు. అసలే అంత నిరుపయోగమైనది. మరి ఇటువంటి దుబారాను తగ్గించడానికి, నిరుపయోగమైన కార్పొరేషన్లను రద్దు చేయడం తప్పు ఎట్లా అవుతుంది చెప్పండి?

అకాశమే మన్నాయి ఇరవైఏళ్ళలో అవి సాధించినదేమిటో గుండెమీద చేయి వేసుకొని చెప్పగలరా? ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఏమాత్రం సంబంధంలేని ఈ సంస్థలు వుంటేమి లేకేమి?

రద్దంటే ఎవరికీ ముద్దుకానక్కర్లేదు. దేమూ కానవసరంలేదు. ఏమంటారు?

నెల్లూరు —పి. సుబ్బరామిరెడ్డి

సంచారం

ఉత్తర కార్తె

సెప్టెంబరు 14 తేది పగలు 10.19 గంటలకు ఉత్తరకార్తె ప్రవేశం. ఈ కార్తెయందు వర్షము సామాన్యముగా వుండును.

వినాయకచవితి

10—9—1983 తేది భాద్రపద శుద్ధ చవితి శనివారం వినాయకచవితి పండుగ

సెప్టెంబరు తిథులు

10 శని చవితి రా. 12-40 గం. వ.
11 ఆది పంచమి రా. 12-05 గం. వ.
12 సోమ షష్ఠి రా. 10-58 గం. వ.
13 మంగళ సప్తమి రా. 10-53 గం.
14 బుధ అష్టమి రా. 11-08 గం. వ.
15 గురు నవమి రా. 12-18 గం. వ.
16 శుక్ర దశమి రా. 1-32 గం. వ.

—విమ్మగడ్డ వెంకటేశ్వరరావు

వరిపంట పండించే రైతులకు శుభవార్త
"ఎరిస్" వారి సరికొత్త ఉత్పాదన
చెలామిన్ (చిలేటెడ్ జింక్)
రూమిల్ వాడుటకు అనువుగా తయారుచేయబడినది, రూమిలోని జింకు లోపమును అద్భుతముగా త్వరితగతిని నివారించి, అధికపంట దిగుబడులకు దోహదకారి. దుక్కిలోను మరియు పైరు నాటిన తరువాతకూడా 35 రోజులలోకూడా వాడవచ్చును. అన్ని ఎరువులు మరియు పురుగు మందుల షాపులలో దొరుకును.

Weston® The electronics people
Buy Today-We have it
Weston Colour T.V. Black & White



Luxury Models, Economy Models
with Latest colour IC'S. with built-in
Stabilizer & Shutters Type
BEST SERVICE AND
PROMPT DELIVERY
IS OUR MOTTO
VINAY
ELECTRONICS
SUNDER BUILDINGS
Near RTC Bus Stand
NELLORE - 3.

సినీ మరణాలు

ఛాయాదేవి

గయ్యాళి పాత్రల ధరించడంలో సూర్యకాంతం తర్వాత చెప్పుకోదగిన నటి ఛాయాదేవి 4 తేదీ రాత్రి మద్రాసులో మరణించింది. ఆమె వయస్సు 64. ఛాయాదేవి బాలనటిగా సినిమాల్లో ప్రవేశించింది. దాదాపు 300 చిత్రాల్లో నటించింది. 'కన్యాశుల్కం'లో పూటకూళ్ళమ్మ పాత్ర మరువలేనిది; గుండమ్మకథ తదితర చిత్రాలలో కూడా ఆమెకు మంచిపేరు వచ్చింది.

ప్రవీణ

ప్రవీణ అనే గుంటూరు అమ్మాయి రాఘవ నిర్మించిన 'సూర్యచంద్రులు' లో వనమునకు వేషం వేసింది. ఆ తర్వాత తమిళచిత్రాలు 'పసి' లోను భాగ్యరాజ్

—కొరవ 8 వ పేజీలో

ప్రశ్నలు-జవాబులు

కె. కామాక్షి దువ్వూరివారిపాలెం

కృష్ణ, జయసుధ నటించిన 'అమాయకుడు కాదు అసాధ్యుడు' చిత్రానికి దర్శకత్వం విజయనిర్మలా? అవిడ అంత గొప్ప దర్శకురాలని నేననుకోను.

—సాక్షాత్తు విజయనిర్మల దర్శకత్వం చేసింది.

బి. శేఖర్ పిట్టమూరు

'సీతాకోకచిలుక' హీరో మురళి ప్రఖ్యాత తమిళనటుడు ముత్తురామన్ కుమారుడా?

—అవును.

ఎ. సత్యనారాయణ సూళ్ళూరుపేట

విదేశాలలోని తెలుగువారికి తెలుగు సినిమాలు ప్రదర్శించడానికి ప్రత్యేకంగా పంపించేసంస్థ ఏదైనా వుందా?

—అమెరికాలో ఉన్నాయని విన్నాను. 'శంకరాభరణం' చిత్రం అక్కడ ప్రదర్శించబడింది. విదేశాలకు చిత్రాలను పంపే బాధ్యత నేషనల్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారిది.

పి. గిరిధర్ నెల్లూరు

'సప్తపది'కి మాటలు వ్రాసిందెవరు?

—జంధ్యాల.

పి. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు

ఇటీవల మరణించిన విధానపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ తోట పాంచజన్యం ఒకనాటి నటి రాజశ్రీ భర్తా?

—అవును.

హరిగోపాల్ నాయుడు సంగం

గృహప్రవేశం, కుంకుమతిలకం, దుర్గాదేవి వగైరా చిత్రాల్లో జయసుధ నటించినంత గొప్పగా శ్రీదేవి ఎందులోనైనా నటించిందా?

—'కార్తీకదీపం' చిత్రంలో శ్రీదేవి బాగా చేసిందికదా. అయినా జయసుధకు వచ్చిన అవకాశాలు శ్రీదేవికి రాలేదు.

వి. వి. నరసింహరాజు కావలి

కృష్ణకు నేపథ్యం పాడినంత మంచి గాయకుడు మరే నటుడికీ పాడలేదట, నిజమేనా?

—అవును.

ఎస్.ఎస్.ఎ.ఎం. వునుగు నెల్లూరు

మొట్టమొదటి సినిమా ఏది. ఎప్పుడు వచ్చింది. దర్శకుడెవరు?

—మూవీ పిక్చర్ మనదేశంలో 1927 లోనే వచ్చింది. దాన్ని అర్దేశర్ ఇరానీ నిర్మించారు.

—కొరవ 8 పేజీలో

అమెరికాలో జంధ్యాల చిత్రం!

జంధ్యాల దర్శకత్వం వహించిన 'మూడుముళ్ళు' పూర్తయింది. 'ఆనంద భైరవి' నవంబరులో విడుదలవుతుంది. మురళీ, సుహాసినులతో ఒక చిత్రానికి జంధ్యాల దర్శకత్వం చేయబోతున్నారు. ఈ చిత్రం అమెరికాలో నిర్మించబడుతుంది. లొకేషన్స్ చూచేందుకు జంధ్యాల ఈ నెలలో అమెరికా వెళుతున్నారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెలలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. ఈలోగానే 'ఈనాడు' రామోజీరావు నిర్మించే చిత్రానికి జంధ్యాల దర్శకత్వం వహిస్తారు.

"ముందడుగు" రజతోత్సవం

రామానాయుడు నిర్మించిన 'ముందడుగు' చిత్రం ఆరుకేంద్రాల్లో 25 వారాలు ప్రదర్శింపబడింది. ఈ వేడుకను ఆగస్టు 28 తేదీన తాజ్ కోరమాండల్ హోటల్లో నూతనపద్ధతిలో జరిపారు. ఆహ్వానపత్రికను కూడా నూతనశైలిలో వేశారు. సామూహిక ఉపన్యాసాలు, షీల్డుల ప్రదానం కాకుండా ఆ చిత్రంలోని నటీనటులు, సాంకేతికనిపుణులతో 'గెట్ టు గెదర్'

బ్రహ్మానందరావు

ఏర్పాటుచేశారు. తర్వాత విందు, డిస్కో పార్టీవారి సంగీతకచేరీ.

రామానాయుడు నిర్మించిన చిత్రాలన్నీ విజయవంతమవుతూనే వున్నాయి. తెలుగులో విజయవంతమైతే హిందీలో నిర్మిస్తారాయన. అక్కడా అయన రొట్టె విరిగి నేతిలో పడుతుంటుంది.

శ్రీదేవి కోటీశ్వరాలవుతుందా?

సినిమాలతో శ్రీదేవి ఇప్పటికే బాగా సంపాదించింది. కీర్తిప్రతిష్ఠలతోపాటు. తమ్ముడూ: తెలుగు, తమిళ రంగాలే కాక హిందీ రంగానికి కూడా ప్రాకిపోయింది, ఆ అమ్మాయి బాగా అదృష్టవంతురాలు.

ఈ అదృష్టవంతురాల్ని మరో అదృష్టం వరించబోతున్నట్టనిపిస్తుంది.

హిమాచల్ లాటరీవారు ఈసారి బంపర్ ఆఫర్ ఇచ్చారు. బహుమతి రెండుకోట్ల ఒకలక్ష రూపాయలు. ఈ బంపర్ లాటరీ టిక్కెట్ల అమ్మకాన్ని శ్రీదేవిచేత ప్రారంభింపచేశారు. ఆ సందర్భంలో ఆమెకే మొదటి టిక్కెట్టు ఇచ్చారు.

ఆ టిక్కెట్టుకే గనుక మొదటి బహుమతి వస్తే శ్రీదేవి కోటీశ్వరాలవుతుంది.

దాసరి యుద్ధం

'యుద్ధం' దాసరి సరిక్రొత్త చిత్రం. సెప్టెంబరు 1 తేది ఉదయం అరుణాచలం స్టూడియోలో ఈ 'యుద్ధం' ప్రారంభమైంది. విశేషాలు వచ్చే సంచికలో....


"గూండా"గా చిరంజీవి

'రామరాజ్యంలో భీమరాజు' తర్వాత మిద్దె రామారావు ఒక క్రొత్తకథతో చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు. దీనికి నవలారచయిత శ్రీ భగవాన్

—కొరవ 10 పేజీలో

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.





నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2470

జిల్లావార్తలు

(4 వ పేజీ కొరవ)

[illegible]

వెంకటగిరి సమితిలో ఇరవైయేళ్ల నాటి పునాదిరాయి!

[illegible]

కావలి రామాయణం

[illegible]

కావలి డీలరు అరెస్టు

[illegible]

కొండమీదకొండూరు ఒరెంటు గోడు

[illegible]

ఆత్మకూరు హైస్కూల్ దుస్థితి

[illegible]

తిక్కవరం దిక్కులేని దేవుడు!

[illegible]

ఆత్మకూరు సమితిలో కుంభకోణం?

[illegible]

IN THE COURT OF THE SUBORDINATE JUDGE ONGOLE

E. P. No. 30/82 in O. S. No. 192/79

Between:- M/S. Union Bank of India, represented by its Branch Manager at Ongole Branch, Ongole. —DHR

Vs.

1. Nalluri Pattabhiramaiah and others. —JDRs

DHR తరఫున దాఖలు చేస్న స్థిరాస్తి వేలం జాబితా

Prakasam District Registration – Santhanuthalapadu Sub-District Registration-Gangavaram-Santhanuthalapadu Village:-

1. Patta No. 1563. S. No. 692/2. Extent Ac. 2-54 cents or 1.028 Hectors bounded by:-
East:- Land of Nalluri Venkatanarayana, Audi Seshaiah to some extent etc. South:- Land of Nalluri Lingaiah etc West:- Kakarlavari Inam, land of Sri Seetharamaswami to some extent etc. North - Land of Nalluri Audi Seshaiah etc.
DHR Value Rs. 10000/-
Amin's Value Rs. 15000/-

2. Patta No. 520, S. No. 675. extent Ac. 1-15 cents (Ist item) or 0.465 Hectors out of Ac. 27-94 cents bounded by –
East:- Land in S. No. 674/1 belonging to Nalluri Pattabhiramaiah etc. South:- Land of Nalluri Kistamma etc. West:- Land of Nalluri Kistamma etc., North:- Land of Nalluri Lingaiah etc.
DHR Value Rs. 3000/-
Amin's Value Rs. 6900/-

3. Patta No 520. S.No. 675, extent Ac. 0-35 cents (IInd item) or 0.142 Hectors out of Ac. 27-94 cents bounded by - East:- Land in S No. 674/2 etc. South:- Land of Nalluri Lingaiah etc. West:- Land of Nalluri Kistamma etc. North:- Land of Nalluri Venkatanarayana etc.
DHR Value Rs 100/-
Amin's Value Rs. 2100/-

4. Patta No. 982. S. No. 674/1 extent Ac. 3-54 cents or 1.433 Hectors. (Full number)
DHR Value Rs. 10000/-
Amin's Value Rs. 21240/-

5. Patta No. 1591. S No. 705, extent Ac 0-16 cents or 0.065 Hectors out of Ac. 7-38 cents bounded by:-
East:- Land of Nalluri Audi Seshaiah etc. South:- Land of Nalluri Lingaiah etc. West:- Land of Nalluri Venkatanarayana etc. North:- Land of Nalluri Kistamma etc.
DHR Value Rs. 100/-
Amin's Value Rs. 960/-

6. Patta No. 2837. S. No. 307. extent Ac. 0-39 1/2 cents or 0.160 Hectors, out of Ac. 5-90 cents bounded by:-
East: Land of Nalluri Kodandaramaiah etc. South: Madigapalle etc West:- Land of Nalluri Lingaiah etc North:- Gramakantham etc.
DHR Value Rs. 100/-
Amin's Value Rs. 1950/-

7. Patta No, 972 S. No. 684. Extent Ac. 0.5 1/4 cents or 0.024 Hectors out of Ac. 2-40 cents together with different trees (Full Number) :-
D. H. R. Value Rs. 200/-
Amin's Value Rs. 250/-

8. Patta No. 982, S. No. 663/1 – Extent Ac. 1-82 1/2 cents or 0.737 Hectors out of Ac 3-65 cents (Full number):-
D H R Value Rs. 5000/-
Amin's Value Rs. 9100/-

9. Patta No. 984, S. No. 687. Extent Ac. 3-52 1/2 cents or 1.424 Hectors, out of Ac. 7-05 cents bounded by:- East: Land of Nalluri Veeraswamy etc. South: Land of Nalluri Lingaiah etc. West: Kakarlavari Inam etc. North: Land of Nalluri Audi Seshaiah son of Rangaiah. Lingaiah etc.
D H R. Value Rs. 8)0/-
Amin's Value Rs. 1760

10. Patta No. 974. S. N. 682, extent Ac. 0-50 cents or 0-202 Hectors out of Ac. 8-28 cents bounded by: East: Kunta Etc. South: Land of Nalluri Lingaiah etc. West: Land of N. Lingaiah etc. North: Land of Nalluri Subbaiah.
D H. R. Value Rs. 500/-
Amin's Value Rs. 2500/-

11. Patta No. 520 S. No. 675, Extent Ac. 0-78 cents or 0.316 Hec. out of Ac. 27-94 cents bounded by:- East: Land of Nalluri Kodandaramaiah etc. South: Land of Nalluri Pattabhiramaiah etc. West: Land of Nalluri Seshaiah etc. North: Family boundary ([illegible]) etc.
D. H. R. Value Rs. 600/-
Amin's Value Rs. 3900/-

వేలం వాయిదా 19-9-83

B. P. CHOWDARY
Advocate for D. H. R.

ఆంధ్రరత్న

(2 పేజీ కొరవ)

రాత్రి పెదురువాసాలు, దారులు కొవ్వ రాలు తెప్పించారు. తెల్లవారేసరికి వాటిని గాంధీనగరం మైదానంలో పాతించి విశాలమైన పీఠంగా చేశారు. పీఠాల చివర బదువేదికలనేర్పాటు చేశారు. మైదానం అంతా నీళ్ళు జల్లించి చదునుచేసి కన్నులపండుగగా తోరణాలతో అలంకరించారు. పీఠాల రెండుప్రక్కలం వరసలుగా ఏర్పాటుచేసి అందు జనాన్ని కూర్చుండబెట్టి వారులేవకుండా చూచుటకు రామదండు నాయకులను కాపలా వుంచారు. జనాన్ని అదుపులో నుంచుటకు పోలీసువారిని రానీయలేదు. ఒక పోలీసు సబిన్స్పెక్టరు మూర్ఛించి కదలకపోగా ఆంధ్రరత్న అతని కాళ్ళదగ్గర సాష్టాంగపడగా, అతను సిగ్గుపడి వెళ్ళిపోయాడు. జాతీయనాయకులందరూ టాపులేని కార్లలో పీఠంగుండా త్రిప్పి వారి పేర్లను ప్రజలకు ఎలుగెత్తి చెప్పారు. దానివలన లక్షలాది ప్రజలు నాయకులనుకూడా సంతోషించారు. బదువేదికలమీంచి నాయకులు ఒకరితరువాత ఒకరు ఉపన్యసిస్తూవుంటే అంతటికి వినబడునట్లు తెలుగులోకి తర్జుమా చేసే ఏర్పాట్లు చేశారు. శాస్త్రిగారి ఉపన్యాసాన్ని స్వయంగా ఆంధ్రరత్న తన గ్రావ్యమైన కంఠంతో అనువదించి చెప్పారు. ఇలాగచేయుట వలన సభ ప్రశాంతమైన వాతావరణంలో జరుగగా, ఆంధ్రరత్నయొక్క సమర్థత నిర్వహణాశక్తిని చూసి మహాత్ముడేగాక హేమాహేమీలైన నాయకులంతా చకితులై ప్రశంసించారు. శాస్త్రిగారి ఆనందం పట్టలేక ఆంధ్రరత్నను కౌగిలించుకొని ఈ హిందూస్థానంలోనున్న ముగ్గురు పిచ్చివాళ్లలో గాంధీఒకడు. నేను రెండవవాణ్ణి, నీవు మూడవవాడివి అని ప్రశంసించారు (చూడు: జీవనరేఖ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు).

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వారి సమావేశమంత ప్రాముఖ్యం కలిగినదే ఈ రోజు జరిగిన కమిటీ సమావేశం మరీ ముఖ్యమైనది. మూడు నెలలో కోటి రూపాయలు తిలక్ స్వరాజ్యనిధి, కోటి మంది కాంగ్రెస్ సభ్యులను 20 లక్షల రాట్నాలను సమకూర్చే 'బెజవాడ ప్రోగ్రామ్' అని దేశమంతటా ప్రసిద్ధి చెందిన ముఖ్య కార్యక్రమమేగాక హిందూ మహమ్మదీయ స్నేహము, హరిజనోద్ధరణ మున్నగు కార్యక్రమములు నిర్ణయింపబడినవి. శ్రీవత్సవకాన్ని ... ఆనాడే గాంధీ మహాత్ముడు పింగళి వెంకయ్యగారితో దర్శించారు. (మా: యంగ్ ఇండియా 13-4-1921). అనాటి నుండి సభ జరిగిన ప్రదేశానికి 'గాంధీమైదానము'ని పేరు వచ్చినది. ఈ సంగతులు పట్టాభిగారు కాంగ్రెస్ చరిత్రలో వివరించలేదు.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం పూర్తయిన తరువాత ఆంధ్రరత్న గాంధీమహాత్ముని దర్శించి చీరాల ప్రజలు ప్రయత్నం పెట్టిన మునిసిపాలిటీని ప్రతి ఘటించి సత్యాగ్రహంచేసి ఊరువారికిట్ల వెలిని మునిసిపల్ పరిహద్దులావల పాకలు వేసికొని నివసిస్తున్నారని, అక్కడ రామాలయం నిర్మించినామని, తమరువచ్చి చూసి రామానగరానికి శంకుస్థాపన చేయవలసినదని కోరగా మహాత్ముడు చిరునవ్వుతో అంగీకరించారు. ఆయన 7-4-1921 తేదీన చీరాల వెళ్ళి చూసి సంతోషించి రామానగరానికి శంకుస్థాపన చేశారు. ఆటు తరువాత చీరాల సత్యాగ్రహాన్ని గురించి మహాత్ముడు యంగ్ ఇండియాలో 25-10-1921 తేదీన గొప్ప వ్యాసం ప్రకటించారు. ఆంధ్రరత్నను "ప్రతిభాశాలి, స్వార్థ త్యాగి యైన గొప్ప నాయకుడ"ని ప్రశంసించారు. "ధైర్యశాలురైన చీరాలపేరాల గ్రామస్థులు ప్రభుత్వమును ధిక్కరించి మునిసిపాలిటీని నిరాకరించారు. వారల్లు చేయవలసిన అగత్యం లేదు. వారు స్వరాజ్యమొచ్చేవరకు వేచియుండవచ్చును. వారు ప్రారంభించిన ఈ సత్యాగ్రహాన్ని కొనసాగించే బాధ్యత వారిదే. ప్రభుత్వమువారెంత చెప్పగొప్పైనా వారెంత మాత్రము లొంగక యుక్తాయుక్త వివేచనాజ్ఞానము విడవరాదు. ప్రభుత్వమువారిపైన ఎటువంటి అపరాధం విధించినా వారు వారిని ఉత్సాహంతో భరించాలి. వారట్లు ఇష్టపడి బాధలు భరించేయెడల భారతదేశంలో వారికి అపూర్వ ఖ్యాతికలుగుతుంది. అహింసాసిద్ధాంతమును ప్రదర్శించుటలో మార్గదర్శకులగుదురు." అని వ్రాశారు. 'ఇక్కడ మునిసిపాలిటీని ప్రజాక్షేమం కోసం పెడుతున్నామని చెప్పేటట్లే. మోసమైన రౌలట్ చట్టమును కూడా ప్రజల క్షేమం కోసమే కానిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నదని మహాత్ముడు వ్రాశారు.

ఆంధ్రరత్నమీద పగతీర్చుకోవడానికి వేచియున్న పట్టాభిగారు మహాత్ముని వ్యాసానికి విరుద్ధంగా ఇలా వక్రంగా తమ కాంగ్రెస్ చరిత్రలో వ్రాశారు.

"బెజవాడలో 1921 మార్చి నెలాఖరున జరిగిన కాంగ్రెస్ కమిటీ సభకు తరువాత జిల్లాల ప్రజలలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిఘటించే ఉత్సాహం తలెత్తినది. చీరాలప్రజలు కొద్దిరోజుల తరువాత తమగ్రామాన్ని మునిసిపాలిటీగా మార్చే స్థానికమంత్రియైన పానుగల్లు రాజాగారు కాంగ్రెస్‌వారిపట్ల విరోధభావం ప్రదర్శిస్తూవుండగా కాంగ్రెస్ కూడా ఆయనను ప్రతిఘటించుటకు ఆతురత చెందినది. ఈ సమయంలో చీరాల ప్రజలు మునిసిపాలిటీకి ఇష్టపడలేదని గాంధీమహాత్ముని సలహా అడుగగా మునిసిపాలిటీని ఇష్టపడనివారిని సరిహద్దు కావల నివసించమన్నారని. ఇంతే గాక ఈవ్యవహారము కాంగ్రెస్ ఆధ్వర్యములో జరుపరాదని, ఉద్యమంగమునకు జయప్రదం అయితే ఆ గౌరవములో కాంగ్రెస్ భాగస్వామి కావచ్చునని చెప్పి మైతే ఆ బాధ్యత గ్రామస్తులందేనన్నారని పట్టాభిగారు కాంగ్రెస్‌చరిత్రలో వ్రాశారు. ఈ కథనమునకు ఆధారమేమిలో చెప్పలేదు. 'మొత్తంమీద ఈ ప్రయత్నం ప్రశంసనీయమైనదేనని, అందుకు నాయకత్వం వహించిన ఆంధ్రరత్నకూడా అందుకు తగినవాడే'నని వ్రాశారు. పట్టాభిగారు ఈ కథనం అంతటితో ముగించలేదు. 'చీరాల ప్రజలు చాలా బాధలు అనుభవించారని. పదినెలలపాటు పాకలలో నివసించారని, సత్యాగ్రహ ప్రముఖులు కొందరు శిక్షింపబడగా మిగిలినకొందరిని ప్రభుత్వం వారు లొంగదీశారని ఇలాగ ఒక సంవత్సరం జరిగినతరువాత చీరాల ప్రజలు మళ్ళీ గ్రామంలోకివచ్చిచేరారని వ్రాశారు. [మా: కాంగ్రెస్‌చరిత్ర పుట 369-70] నిజానికి చీరాల పేరాల సత్యాగ్రహం కాంగ్రెస్ వారి ప్రోద్బలంతోగాని, సాయంతో గాని సంబంధంలేకుండా పూర్తిగా ఆంధ్రరత్న యొక్క ఆధ్వర్యములో జరిగి భారత జాతీయచరిత్రలో ప్రసిద్ధికెక్కి గాంధీమహాత్ముని ప్రశంసలందుకొన్న విషయం పట్టాభిగారు పూర్తిగా విస్మరించారు. కాంగ్రెస్‌జాతీయచరిత్రకు ఇదొకటైనా [illegible] చీరాల పేరాల వృత్తాంతముకొక జాతీయ వీరగాథగా వ్రాసివుంచేవారే. సత్యాగ్రహాన్ని కొనసాగించడానికి గోపాలకృష్ణయ్యగారు స్వయంకృషి [illegible] ప్రోగుచేస్తూ అనంతపురంవెళ్ళి అక్కడనుండి బరంపురంలో క్రిమినల్‌ప్రొసీజరుకోడు 144 సెక్షను ఉల్లంఘించి [illegible] శిక్షింపబడి తిరుచునాపల్లి జైలుకు వెళ్ళారు. అందువలన చీరాల సత్యాగ్రహం నాయకవిహీనమై పోవటంగూర్చి పట్టాభిగారు వ్రాయలేదు. చరిత్ర వ్రాయుటకు తమాషైనదాను [illegible] పరిశీలించవలసి ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యగారు 1928లో అకాలమరణము పొందినకరువాతకూడా పట్టాభిగారికి ఆయనపైగల ద్వేషం తగ్గలేదు. 1935 లో ప్రచురించిన కాంగ్రెస్ చరిత్రలో ఆయన నాయకత్వమును ఈ విధంగా న్యూనతపరచి వ్రాసేగాని ఆయన అక్కసు తీరలేదు.

ఆంధ్రరత్నపట్ల పట్టాభిగారు చేసిన ద్రోహం ఇంకొకటియున్నది, కాకినాడలో 1923 డిసెంబరులో కాంగ్రెస్ సమావేశం జరగటానికి ఒకనెలకు పూర్వమే ఆంధ్రరత్న బెజవాడనుండి కాంగ్రెస్ కార్యదర్శి కార్యస్థానాన్ని కాకినాడకు మార్చి కాంగ్రెస్ పనులు జరిపించారు. అప్పట్లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీనుండి అఖిలభారత కాంగ్రెస్ కమిటీలోనికి ఆంధ్రరాష్ట్ర స్థానాలకు ఎన్నిక జరగవలసియుండెను. నవంబరు 18వ తేదీ కాంగ్రెస్ కమిటీ సభ అక్కడ జరిగింది. ఏ.ఐ.సి.సి కార్యదర్శియైన ఆంధ్రరత్న, అధ్యక్షులైన కొండా వెంకటప్పయ్యగారు, కాంగ్రెస్ పని మీద వరంగల్లువెళ్ళగా, పట్టాభిగారే ఏ.ఐ.సి.సి. ఎన్నికలు జరిపే కార్యక్రమం వహించారు. ఆ సంవత్సరంలో ఆంధ్రదేశంలోగం 24 సీట్లలో 6 స్థానాలు మిగిలిన 18సీట్లు జిల్లాలవారిగా సమర్పించారు [illegible] ఆంధ్రరత్న [illegible] ఆంధ్రరత్నగారిని ఏ.ఐ.సి.సి. నిబంధనల ప్రకారం ఎన్నుకోబడిన అర్హతకలు కార్యదర్శులు కానందున వారికావలసిన పత్రిక వర్తించదు, పట్టాభిగారి మోసం కృత్యం వలన వారికాస్థానాలులేకుండా పోయాయి, కాకినాడ కాంగ్రెస్ ముగియగానే ఆంధ్రరత్నగారికి కార్యదర్శి పదవికూడా పోయింది.

స్వరాజ్య పత్రిక ప్రత్యేకవిలేఖరిగా నేను. కాకినాడనుండి ఆంధ్రరత్న తిరిగి వచ్చిన తరువాత ఇంటర్వ్యూ చేయగా పట్టాభిగారు మోసంచేసి తనకు కార్యదర్శిపదవి లేకుండా చేశారని, ఆంధ్రరత్న నాకు చెప్పారు. ఇది స్వరాజ్యంలోను ఇతర పత్రికలలోను. ప్రచురింపబడినది.

సినీ మరణాలు

(7వ పేజీ కొరవ)

దర్శకత్వం వహించిన చిత్రంలోనూ నటించింది ఆ చిత్రంలోనే ఆ ఇద్దరూ ప్రేమకోవడ, వివాహం చేసుకున్నారు. కొంప్రదే ప్రవీణ వార్తల్లోకి వచ్చింది. భాగ్యరాజ్‌ను వెనుకనుంచి నడిపిస్తున్నది ఆమే.

ఆమెకు యిటీవలనే పచ్చకామెర్ల వ్యాధి వచ్చింది, గుంటూరు వెళ్ళి అక్కడ నాటు వైద్యం చేయించింది, కాని ప్రయోజనం లేకపోగా, అక్కడే ఆసుపత్రికో చేరింది. సీరియస్‌గా ఉందని తెలియగానే భాగ్యరాజ్ వెళ్లారక్కడికి, ఆమె లివర్ చెడిందని, మద్రాసు తీసుకెళ్ళి చికిత్స చేయించమని డాక్టర్లు సలహాయిచ్చారు. భాగ్యరాజ్ ఆమెను తీసుకువచ్చి మద్రాసులోని విజయా హాస్పిటల్‌లో చేర్చారు.

ప్రవీణ సెప్టెంబరు 6 తేదీ ఉదయం విజయా హాస్పిటల్‌లో మరణించింది. ఆమె మరణ సమయానికి భాగ్యరాజ్ ఆసుపత్రిలోనే ఉన్నారు. అయితే ఆ వార్తను అతనికి అక్కడే చెప్పకుండా, రాకతినాడా అతన్నియింటికి తీసుకువెళ్ళి చెప్పారు.

ప్రవీణ మరణవార్తను విన్నవెంటనే ఎం.జి.ఆర్ సతీసమేతంగా భాగ్యరాజ్ యింటికి వచ్చి ఓదార్చారు. శవదహన సంస్కార సమయంలోకూడా ఆయన వెంటనే ఉండి, భాగ్యరాజ్‌ను తనకారులో ఎక్కించుకుని ఇంటి దగ్గర దింపారు.

ప్రవీణ చికిత్స కోసం అమెరికా, లండన్, హాంగ్‌కాంగ్, సింగపూర్ నుంచికూడా మందులు తెప్పించారు. ఇటీవలం అమితాబ్‌బచ్చన్‌కు చికిత్స చేసిన వైద్యునికూడా బొంబాయినుంచి పిలిపించి సలహాలు పొందారు. అయినా ప్రయోజనం లేకపోయింది.

సినిమా

(7 పేజీ కొరవ)

కథను సమకూర్చారు. కోదండరామరెడ్డి దర్శకత్వంవహించే ఈ చిత్రంలో చిరంజీవి సరసన రాధ నటిస్తుంది. ఈ నెల 18 తేదీ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే ఈ చిత్రంలో రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ కూడా నటిస్తారు.

ప్రశ్నలు

(7 వ పేజీ కొరవ)

షేక్ వకీర్‌సాహెబ్ — కలిగిరి

ఎస్. వరలక్ష్మి గొంతు మాటపాటలలో ఒకమాదిరిగా వుంటుంది. [illegible] జానకి పాటపాడేగొంతువేరు, డైలాగు పలికేగొంతువేరు. అన్నీసంబూరా?

—ఎస్. వరలక్ష్మి వాయిస్ చాలా ప్రత్యేకమైన కంఠం. ఆమె స్వరం అనుకరించలేనిది. మిగతావారికి అలా కాదు.

ముఖ్యగమనిక

నెల్లూరులోగల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పొలాలు, మాగాణి భూములు కొనదలచిన, అమ్మదలచిన వ్యక్తులు [illegible] ద్వారానైనా మాతో సంప్రదించవచ్చును.

వి. రామారావు

వి. ఆర్. ట్రేడ్‌లింక్స్

16/443 ఎ. టి. అగ్రహారం, [illegible]-నెల్లూరు.

దేవరాయ ఏజెన్సీస్

పొగతోట నెల్లూరు

ఫోన్: 4343

రాశి

సిమెంట్

[illegible]

కోవూరు డి. ము. కోర్టులో

O. P. 7 of 83

గుర్రం రామచంద్రయ్య — పిటిషనర్

1) గుర్రం రుక్మిణమ్మ, 2) [illegible] రమణమ్మ, 3) [illegible] సుబ్బమ్మ, 4) [illegible] నారాయణమ్మ — రెస్పాండెంట్లు

—జనరల్ నోటీసు—

చనిపోయిన గుర్రం శేషయ్యగారికి ప్రభుత్వమువారినుండి రావలసినమొత్తం రూ 2740-84 లు పదరు శేషయ్యగారికి తమ వారసుడనని పదరు మొత్తం తనకు చెందవలసినదని కోవూరు తాలూకా, [illegible] గ్రామ వాస్తవ్యులైన గుర్రం శేషయ్య కుమారుడు రామచంద్రయ్య సక్సెషన్ పిటిషను దాఖలుచేసివున్నందున ఏమైనా ఆక్షేపణలున్నయెడల 23-9-83 తేదీన 10 గంటలకు పై కోర్టువారిముందు హాజరై తెల్సుకోవలసినది.

—బక్కా అశోక్‌కుమార్‌రెడ్డి,

—బి. శేషమ్మ, పిటిషనరు అడ్వొకేట్లు

వెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

ఒ. పి. నెం. 111/82

ఏటూరు మస్తానయ్య — పిటిషనరు

ఏటూరు అన్నపూర్ణ — రెస్పాండెంట్లు

ఏటూరు అన్నపూర్ణగారికి-

పదరునెంబరుకో పిటిషనరు, వివాహమును రద్దుపరచింపవలసినదిగా పిటిషను దాఖలుచేసినందున మీకునోటీసుమిత్తం తే 17-9-83 దీకి వాయిదా వేయబడి వున్నది. పదరు విషయమై మీరుగాని ఆక్షేపణ వాయిదారోజు పగలు 10-30 గంటలకు పై కోర్టుకు హాజరయి తెల్పుకునేది, లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానింపబడునని తెల్పటమైనది.

—సి. వెంకటేశరావు,

పిటిషనరు తరఫున అడ్వొకేటు

కావలి సి ము. కోర్టులో

E A 405 of 83

E. P 148 of 81

O. S. 189 of 80

పిండిశేటుబ్యాంక్, కావలి. [illegible]

కొమ్ము ప్రకాశరావు వగైరా.

జె.డి.లు—ప్రతివాదులు

To

R2 ఎర్లూరి సోమయ్య

S/o. పెద మునెయ్య

పది పేర్కొంటు కాలా [illegible] వేలంగురించుకుని కోరుచు పిటిషన్ దాఖలు చేసియున్నారు. పదరు పిటిషన్‌లో మీరు హాజరగుటకు నోటీసు నిమిత్తం తే 3-10-83కు వాయిదా వేసియున్నారు. పిటిషనుకు ఆక్షేపణలు వైకోర్టులో పగలు 11 గంటలకు హాజరై తెల్పుకొన వచ్చును. వాయిదా తేదీ 3-10-83

శ్రీ వి. వి. వరలింగాచార్యులు

అడ్వొకేటు

జమీన్ రైతు చందా

సంవత్సరమునకు	40-00
ఆరునెలలకు	20-00

ఇదీ సింహాపురి

(4 వ పేజీ కొరవ)

మంతా దుర్భరంగా తయారైంది.

భారతదేశంలోని అతి పెద్దదైన మరుగుదొడ్డి ఎక్కడున్నది తెలుసునా- అని ప్రశ్నిస్తే, నెల్లూరు టౌన్‌లో రాణి పల్లి రామసుబ్బయ్యవీధిలోవున్నది- అని సమాధానం చెప్పవచ్చు.

మంచి కూడలిలోవున్న పాయిఖానాలివి. పెద్దగా ఖర్చుచేయాల్సింటికూడా ఏమీ లేదు. పాతకాలం కుర్రవరవి, చెట్లుగిట్లు వేసి, రేడియోనో, టి. వి. నో ఏర్పాటు చేస్తే, హాయిగా పదిమందికీ మంచి కాలక్షేపంగా వుంటుంటికదా!

మన మునిసిపల్ అసాములకు యిలాంటి చిల్లరమల్లర విషయాలు ఒంటికి పట్టవు. కాంట్రాక్టులవండి, నామినేషన్లనండి; వీరంగం వేస్తారు, ఏమిచేస్తాం చెప్పండి; అది మన....!

o o o

ఇంకొక అద్భుతదృశ్యం-

హెడ్‌పోస్టాఫీసు పరిసర ప్రాంతాలు ఎప్పుడు చూసినా ఏదో గందరగోళంగా గందరగా వుంటాయి. వాటికి పేరుల కలిపే కూడలి అది. ఒకవైపు సైకిల్ షాపులు; యూతొ ఆరవై సైకిళ్ళు రోడ్డుకు అడ్డం పెడతారు. రిక్షాలు మాత్రం తక్కువా? అవీ రోడ్డుకడ్డంగా విశ్రాంతి తీసుకొంటుంటాయి. రిక్షావాళ్లను తొలగమని అడిగితే, సైకిళ్ళు పెట్టొద్దన్నా అని సవాళ్ళు విసుర్తారట. సైకిళ్ళను తీయమని అడిగే ధైర్యం ఎవరికీ లేదట. ఒకవేళ ఎవరైనా అడిగితే, వారికి ఇద్ద వంద్యమాతంతో సన్మాన పత్రం చదివి సమర్పించటుతుంటారట. ఇలా మాట్లాడితే కీళ్ళు ఎముకలు విరివిరిగా విరిచి చేతిలో పెట్టి పంపినా ఆశ్చర్యంలేదని ఒక 'హితుడు' రాస్తున్నాడు.

ఈ దౌర్భాగ్యంతోపాటు ఆ ప్రాంతంలో కాలేజా వగైరా జూదాలకారు కూడా వుండట, వాటికి సంబంధించిన పెద్ద మనుషులతో ఆ ప్రాంతం కిటకిటలాడుతూ, కొంతోకచో మమములాడుతూ వుంటుందట. పోలీసువారు పోక్యం కల్గించుకొంటే ఈ కాకి రాజ్యాన్ని అదుపుచేయగలరని ఆపాదుడు ఆశిస్తున్నాడు. 'మా ఆయనే బతికుంటే మంగలివాళ్ల పిల్లకొత్తుమగదా' అన్నదట వెనకటికొక పూర్వసువాసిని.

o o o

ఈ రోజుల్లో కాలనీలంటే విద్యుద్దీపాల ఆడంబరం. ఏ కాలనీనైనా చూడండి: లాక్‌లైట్లతో బ్రహ్మాండంగా వెలిగిపోతుంటాయి. వెంగళరావునగర్ వగైరా లాటివి: రాత్రి రంత, ఏదివున్నా ఏది లేకపోయినా వీధిదీపాలు మాత్రం దివ్యంగా వేయించాటికాలనీల్లో!

కానీ ఎందువల్లనో దర్గామిట్టలోని చంద్రమౌళినగర్లో మాత్రం వీధిదీపాలు వేయించలేదు. అక్కడ కరెంటుయిచ్చారు, కానీ వీధులకు మాత్రం యివ్వలేదు. వీధుల్లో స్తంభాలు నాటారు. తర్వాత పాపం, జనం యిబ్బందిపడిపోతారెందుకు తెమ్మనితాలోలు లైట్లువేయడం మానుకున్నట్లున్నారు.

చంద్రమౌళినగర్‌లో ఎక్కువగా పేదసాదా కాపురాలుంటున్నాయి. మొత్తం దాదాపు 200 యిళ్ళుంటాయి. అంతటా టౌన్‌లో పనీపాటాచేసుకొని రాత్రి యింటికి వెళ్ళేవాళ్ళు తొలాడుప్పుడిగి, అ వీధుల్లో నడిచిపోవాలంటే ఇబ్బందిగా వుంది. ఆ ప్రాంతంలో లైట్లు వేయించి పుణ్యంకట్టుకోండి మునిసిపల్ స్వాములూ!

సణుగుడు

(2వ పేజీ కొరవ)

తన రంగు వెరాయించుకొక వివరంగా 'I am not a morlist, I am a politician......' అన్నాడంటే. రాజకీయవాదులకు నీతినియమాల పవరం లేదన్న తన అమూల్యాభిప్రాయాన్ని నిర్భయంగా బయటపడేసుకొని చరిత్రలో ప్రసిద్ధికెక్కాడన్నమాటేకదా! జగ్గుబాబుగారి అవకాశవాద రాజకీయాలన్నిటిన్నీ కాచి వడపోస్తే నిగ్గుతేలిన సత్యం ఈవాక్యం!

అధికారపీఠం అనే తొలిపాఠంతో రాజకీయాలు నేర్చిన జగ్జీవన్‌రామ్‌గారు ఆనాడు ప్రధాని ఇందిరాగాంధీని ఎందుకు వదిలిపోయారో, ఈనాడు మళ్ళీ ఆమె పంచనచేరడానికి ఎందుకు తహతహలాడి పోతున్నారో తెలియనివారు ఈ దేశంలో ఎవరూ వుండరు. నమ్మకద్రోహానికి నమూనాగా ఆనాడు ఇందిరాగాంధీ మంత్రిత్వం నుంచి వైదొలగారు. ఆ తర్వాత జనతారాజ్యంలో పీఠంకోసం పంతంవేసి, ప్రథమస్థానం రాకపోయినా ద్వితీయస్థానం చేజిక్కించుకొని చరితార్థులయ్యారు. ఎమర్జెన్సీకాలంలో పడరాని బాధలు పడినవారంతా వుండగా, ఏ బాధ లేకుండా మెత్తనిపరుపులపై మత్తుగా పొర్లుతూ పెత్తనంసాగించిన జగ్జీవన్ గారికే జనతారాజ్యంలో మూ అధికారభోగం కల్గిందంటే, అది శ్రీవారి అవకాశవాదానికి పరాకాష్ట అనే చెప్పాలి. పదవే పరమార్థంగా ఎంచుకున్న పీడిత ప్రజాసేవకుడుగనుక. అదిలేకపోతే గింగిలంతారిపోతాడు. విలవిలలాడిపోతాడు. అందుకే ఆయనను వాలిపంక్తిలో సుష్టుగా వడ్డించవలసివస్తే మరెవరికైనా విందుభోజనం.

జనతాపతనం తర్వాత ప్రధానమంత్రి పదవికోసం జగ్జీవన్‌రామ్‌గారు పడిన పాట్లు. జరిపిన పోరాటం. ఆనాటి రాజకీయ కోలాటం, ఆయనలో పెంచుకొన్న పదవి వ్యామోహానికి చక్కని నిదర్శనంగా నిల్చిపోయాయంటే అతిశయోక్తికాదు. ఎవే వాటిదన్నువాని తలదన్నువాడుండకపోడన్న సామెతగా, పదవుల వితలాటకంలో అయ్యగారికంటే రెండు ఆకులెక్కువే చదివిన చరణ్‌సింగు ముందు వీరు చిత్తుకాక తప్పలేదు. ఆ తర్వాత 1980 ఎన్నికలలో జనతాపార్టీ తిరిగి అధికారానికి రాకపోతుందా, తాను ప్రధాని కాకపోతానా అన్న ఆశలన్నీ పేకమేడలై కూలిపోగా, జగ్జీవన్‌రామ్‌గారు జనతాను కూడా రామ్‌రామ్ చెప్పి సొంత అంగడి తెరుచుకున్నారు. ప్రధాని కాగలనన్న ఆశతప్ప, ఆయనకు జనతా పార్టీతో ఏ అనుబంధమూలేదని స్పష్టమైపోయింది. ఇందిరాగాంధీలో వుండే ప్రధానికాగల అవకాశం ఏకోశానా లేదు గనుక కాంగ్రెసునుంచి బయటపడ్డాడన్న నిజమూ తేలిపోయింది. సొంత పార్టీ పెట్టుకుంటే, వంతలో పేరునికివచ్చినట్లు, అవసరమైనవాళ్లు తనవద్దకు రాకపోరా, తన వాంఛితం నెరవేరకపోతుందా అన్న ఆలోచనతప్ప మరేదీ ఆయనకు లేదని బయటపడిపోయింది.

ఇప్పుడిక నేడోరేపో ఎన్నికలు జరగబోతున్నాయనగా. మళ్ళీ బాబుగారు బేరసారాలారంభించారు. తొలుత తన బద్ధ విరోధి అయిన చరణ్‌సింగుతోనే మంతనాలు సాగించారు. అవి బెడిసికొట్టేసరికి. చరణ్‌సింగ్ హఠాత్తుగా తనకళ్ళకు కులతత్వవాదిగా కనిపించసాగారు. అక్కడి కాసేపో ఇలారిత వాది ఆయనకెట్లు అంటేనాడు: మొన్నమొన్నటిదాకా నియంతగా కనిపించిన ఇందిరాగాంధీ ఇప్పుడున్నట్టుండి అద్భుతమైన స్వచ్ఛమైన ప్రజాస్వామ్యవాదిగా కనిపించడం మొదలైపెట్టింది. అందుకే బాబూజీ శ్రీవారు అమ్మగారితోనే పెళ్లికి దిగారట; అసలు ఇది: చాటు గుట్టుగా వుండని కథ చెప్పారు. అందుచేత జగ్జీవన్‌గారు ఆరేళ్ళతర్వాత తిరిగి అమ్మపార్టీలో అడుగుపెడితే అది ప్రకృతి సహజమే అవుతుంది కానీ పార్టీఫిరాయింపు కాదు. ఇకే యింతలో పేరాశ పెరగాల్సి, అయ్యగారి తడువులేత్తారట. జనతా, డి.ఎస్.పి. కాంగ్రెస్-ఎస్, రాష్ట్రీయ కాంగ్రెసు కలిసి యునైటెడ్ ఫ్రంటనే కొత్త పొత్తు కలిపాయి; దానికి అధ్యక్షుడుగా ఒక మేనేజరు కావాల్సివచ్చి, జగ్గుబాబును రమ్మంటున్నాయట.

బాబుగారు గొప్ప డైలమాలో పడిపోయారు. "అటుచూస్తే కాంగ్రెస్ ఐ. ఇటుచూస్తే యునైటెడ్ ఫ్రంట్.. ఎటు పోవాలో తెలియకపోక ఏ బాటకాటికి" అందుకే చూస్తున్నారు, తూకం వేస్తున్నారు. బేరీజు వేస్తున్నారు. ఎటువేసితే ఎక్కువ చూరితే ఆ వాడుగేట్ల ఆధిపత్యం వర్షం పూర్తిఅయి, తిక్కోగవర్గం మొదలయ్యే అవకాశంవుందో జాగ్రత్తగా బేరీజు లెక్కలు వేస్తున్నారు. పదవి పిండుకోకుండా వెంకటేశ్వరుడు రాలేదేమో కదా!

— సణుగుడు

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా 40-00
ఆరు నెలలు .. 20-00

మీరు మమ్మల్ని వీడిపోయి
నేటికి ఏడుసంవత్సరాలు నిండినా

మీ దివ్యస్మృతులు

మా మనస్సీమలలో
చిరంజ్యోతులై వెలుగుతూనే ఉన్నాయి.
మీ దరహాస చంద్రికలు
మా జీవితాలలో
వెలుగురేఖలు నింపుతూనే ఉన్నాయి.



ఆల్తూరు రామరెడ్డిగారి

పవిత్రాత్మకిదే మా కర్పూర నీరాజనం

తే 9-9-83 ది

సప్తమ వర్ధంతి

-బంధుమిత్రులు

Edited, Printed & Published by N. Sree Ramamurthy, at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)